www.vishvambhara.com
తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శనివారం
05-04-2025

సంపుటి : 01 | సంచిక : 330 | పేజీలు : 13 | వెల : 5/-    తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా|| కాచం సత్యనారాయణ
CMD

## వక్ఫ్ బిల్లుకు ఆమోదం..
## చరిత్రాత్మక మలుపు

- కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించింది
- ఆకారణంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతిన్నాయి
- తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుంది
- వారి గళం వినిపించే అవకాశం దక్కుతుంది
- వక్ఫ్ బిల్లు ఉభయ సభల ఆమోదంపై ప్రధాని మోడీ పోస్ట్

2





## ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం
# నూతన పాలసీ
### ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలి

- జీవన ప్రమాణాలు పెంచేవిధంగా ఉండాలి
- భాష, విషయ పరిజ్ఞానం రెండూ పెరిగేలా ఉండాలి
- ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదు
- విద్యా కమిషన్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇతర రాష్ట్రాలు, దేశాల్లో విద్యావిధానంపై ప్రజెంటేషన్ ఇచ్చిన ఆకునూరి మురళి
- బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేసిన జయప్రకాశ్ నారాయణ

ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ తయారు చేయాలని విద్యాశాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలని సూచించారు. విద్యా కమిషన్, విద్యాశాఖపై శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఎలాంటి విధానాలు అమలు చేస్తున్నారన్నదానిపై విద్యాశాఖ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి ప్రజెంటేషన్ ఇచ్చారు.

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత..

మిగతా2లో...

## భద్రాద్రి సీతమ్మకు సిరిసిల్ల చీర

- రూ.800గ్రాముల బరువులో ఏడు గజాల చీర
- బంగారు పట్టు మీద నేసిన హరిప్రసాద్

2



## పార్టీ వీడిన వారిని
## మళ్లీ చేర్చుకోం..

- వాడు వీడు భిక్ష వేస్తే నేను సీఎం సీట్లో కూర్చోను
- ప్రభుత్వాన్ని కూల్చే పిచ్చిపిచ్చి పనులు మేం చేయబోం
- జనరల్ ఎన్నికల్లోనే తేల్చుకుంటాం
- మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

2




## ప్రతి నియోజకవర్గంలో 100పడకల ఆస్పత్రి

అందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి
పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో వర్చువల్ వైద్యసేవలు అందించాలి
అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

**విశ్వంభర, అమరావతి:** ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అవసరాన్ని బట్టి పీహెచ్‌సీ, సీహెచ్‌సీలో వర్చువల్ వైద్యసేవలు అందించాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా 13 డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అమరావతి మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.



## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు టీఎస్ జెన్‌కోలో..
# ఉద్యోగాలు

- రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పించనున్నాం
- ఈ పథకానికి రూ.9 వేల కోట్లు కేటాయించాం
- రాజీవ్ గాంధీ కృషితో నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది
- ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తాం
- తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**విశ్వంభర హైదరాబాద్:** ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత పోరాటం చేసిందని, వారి ఆశలను నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 53 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చిందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు టీఎస్ జెన్‌కో ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించింది. సంబంధిత నియామక పత్రాలను మాదాపూర్ సైబర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో భట్టి విక్రమార్క అందజేశారు. దామచర్ల మండలం వీర్లపాలెంకు చెందిన 112 మందికి జూనియర్ అసిస్టెంట్లు, ప్లాంట్ అటెండర్లు, ఆఫీస్ సబార్డినేట్ల ఉద్యోగాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలిస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, భూ నిర్వాసితులు వృద్ధులైపోయారు కానీ, ఉద్యోగాలివ్వలేదని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అలా జరగకుండా భూమి కోల్పోయిన వారికి వెంటనే ఉపాధి కల్పిస్తున్నామన్నారు...

మిగతా2లో...



## తెలంగాణ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులుగా
## మరోమారు అపర్ణ నియామకం

**విశ్వంభర, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులుగా బి .అపర్ణ మరోమారు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం డిపార్ట్ మెంట్ ఫర్ ఉమెన్ చిల్డ్రన్ డిసేబుల్డ్ అండ్ సీనియర్ సిటిజెన్స్ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన సభ్యుల నియామకం వెంటనే అమలులోకి వస్తుందని, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ ను ఆమె ఆదేశించారు. కాగా ఈ పదవిలో అపర్ణ మూడు సంవత్సరాలు కొనసాగనున్నారు.గతంలోనూ ఆమె ఇదే పదవిలో పని చేసి బాలల హక్కులను కాపాడేందుకు కృషి చేశారు. ఆమె అప్పట్లో..




మిగతా2లో...

## సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం

రవాణా, పంపిణీ వేగవంతం చేయాలి
ఏవైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు
పేదలతో కలిసి నేతలు, అధికారులు భోజనం చేయాలి
రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తిచేయాలి
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన..

మిగతా2లో...



## తెలంగాణ గ్రూప్ 1 నియామకాలకు
# తొలగిన అడ్డంకి

- జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ.. సుప్రీంకు వెళ్లిన అభ్యర్థులు
- విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్ కొట్టివేత

2



## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టులో..
## సవాల్ చేసిన కాంగ్రెస్, ఎంఐఎం

- ఈ బిల్లులో నిబంధనలు ముస్లిం సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయి
- వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉంది
- మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుంది



2

## పేదలు సైతం సన్నబియ్యంతో భోజనం చేయాలి

- ఆసంకల్పంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం
- దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం
- ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నాం
- మంత్రి జూపల్లి కృష్ణారావు

2



## ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం

# నూతన పాలసీ

(మొదటి పేజీ తరువాయి)



మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు.

వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనాధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. ఆయనతోపాటు సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచనలు చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టులో సవాల్ చేసిన కాంగ్రెస్, ఎంఐఎం

**ఢిల్లీ:** పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025పై కాంగ్రెస్, ఎంఐఎం సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానంలో అసదుద్దీన్ సవాల్ చేశారు. ఈ బిల్లులో నిబంధనలు ముస్లిం సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని, ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని కాంగ్రెస్ ఎంపీ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

పలు నగరాల్లో ముస్లింల నిరసనలు..

వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన నేపథ్యంలో కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లలోని పలు చోట్ల ముస్లింలు నిరసనలు తెలిపారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ఆందోళనకు దిగారు. తమిళనాడులో సినీనటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం పార్టీ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో చెన్నై, కోయంబత్తూర్ వంటి ప్రధాన నగరాల్లో టీవీకే కార్యకర్తలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఇదిలా ఉండగా.. శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా చూసేందుకు ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. పారామిలటరీ బలగాలతో కలిసి శుక్రవారం జామియానగర్, జామియా మిలియా ఇస్లామియాతో పాటు నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. పలుచోట్ల పరిస్థితిని సమీక్షించేందుకు డ్రోన్‌లను సైతం రంగంలోకి దించారు.

### తెలంగాణ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులుగా

## మరోమారు అపర్ణ నియామకం

(మొదటి పేజీ తరువాయి)

చేసిన, ప్రస్తుతం చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రభుత్వం రెండోసారి కూడా ఆమెను ఆ పదవిలో నియమించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోమారు బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం తనపై మరింత బాధ్యతలు పెంచిందని, పదవికి వన్నె తెచ్చేలా పని చేస్తానన్నారు. వియ్ షెల్ ఓవర్ కం (డబ్ల్యూఎస్ఓ) ట్రస్ట్ సభ్యులు తదితరులు అపర్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

### యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు

## టీఎస్ జెన్‌కోలో ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

"ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టాం. రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పించనున్నాం. ఈ పథకానికి రూ.9 వేల కోట్లు కేటాయించాం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు చేసుకున్నాం. రాజీవ్‌గాంధీ సూచన మేరకు హైటెక్ సిటీకి నేదురమల్లి జనార్దన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రాజీవ్ గాంధీ కృషితో నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది. ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తాం. హైదరాబాద్‌ను విస్తరిస్తే.. మరిన్ని పెట్టుబడులు వస్తాయి. ఉపాధి కూడా పెరుగుతుంది" అని భట్టి విక్రమార్క తెలిపారు.

### తెలంగాణ గ్రూప్ 1 నియామకాలకు

# తొలగిన అడ్డంకి

**ఢిల్లీ:** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగినట్లైంది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది.

# విద్యార్థి కేంద్రంగా యూనివర్సిటీలు పని చేయాలి..

**వైస్ ఛాన్స్‌లర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలోని విశ్వ విద్యాలయాలన్నీ విద్యార్థుల కేంద్రంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కోర్సులు ఉండాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వ విశ్వ విద్యాలయాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి, ఆర్థిక స్థోమత లేని కుటుంబాల నుంచే విద్యార్థులు వస్తున్నారని.. వారికి సరైన భవిష్యత్ కల్పించేలా మన బోధన ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.ఆర్థిక స్థోమత ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన వారు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంచుకొని ప్రైవేటు విశ్వ విద్యాలయాల వైపు వెళ్లిపోతున్నారని.. వారితో ఎదురయ్యే పోటీని ప్రభుత్వ విశ్వ విద్యాలయాల విద్యార్థులు ఎదుర్కోవాలంటే డిమాండ్ ఉన్న కోర్సులనే మనం బోధించాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. గతంలో నియమించిన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారనే భావనతో పలు విశ్వ విద్యాలయాల్లో పెద్దగా ప్రాధాన్యం లేని కోర్సులను బోధిస్తున్నారని, వాటిని రద్దు చేసి నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు.

ఆయా కోర్సులకు సంబంధించి ఉన్న ప్రొఫెసర్లకు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు అప్పగించాలని సీఎం పేర్కొన్నారు. కొందరు ప్రొఫెసర్లకు రిహాబిలిటేషన్ సెంటర్లుగా యూనివర్సిటీలను మార్చొద్దని సీఎం సూచించారు. ఈ సందర్భంగా ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు తమ విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్ల కొరత, భవనాలు, ఇతర వసతుల సమస్యలను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. యూనివర్సిటీల బాగుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం తెలిపారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు అంతా సమావేశమై తమ ఉమ్మడి సమస్యలు, అలాగే యూనివర్సిటీల వారీగా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావుతో సమావేశం కావాలని సీఎం సూచించారు.

అనంతరం యూనివర్సిటీల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని సీఎం సూచించారు.సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు, చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డాక్టర్ టి.యాదగిరిరావు, ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ప్రొ.జి.ఎన్.శ్రీనివాస్, ప్రొ.ఉమేష్‌కుమార్, ప్రొ.సూర్య ధనంజయ్, ప్రొ.కిషన్ కుమార్ రెడ్డి, ప్రొ.టి.గంగాధర్, ప్రొ. ఏ.గోవర్ధన్, ప్రొ.వి.నిత్యానందరావు, ప్రొ.ఘంటా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# పేదలు సైతం సన్నబియ్యంతో భోజనం చేయాలి

**విశ్వంభర, వనపర్తి :** తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమని రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా పాన్ గల్ మండల పరిధిలోని రేమద్దుల, కిష్టాపూర్ తండా, గోప్లాపూర్, అన్నారం, పాన్ గల్ గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒకప్పుడు రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే వాటిని తక్కువ ధరకు అమ్ముకునే వారని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుల పై ఉచితంగా నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని పంపిణీ చేసే అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ కింద పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ. 10 లక్షల వరకు వైద్య సదుపాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఎకరాకు 5000 ఉన్న రైతు భరోసా ను 6000 కు పెంచి రైతుల ఖాతాల్లో జమ చేయడం, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ, 500 రూపాయలకే సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు తదితర ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడినాటికి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పటి ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి పోయిందన్నారు. 65 సంవత్సరాల్లో 21 మంది ముఖ్యమంత్రి కేవలం 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. ఈ అప్పులకు ప్రతినెల వడ్డీ చెల్లించడానికి 6,వేల కోట్లు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందజేయడం, ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రావడం జరిగింది అన్నారు. అర్హులైన వారికి మండలంలో ఎవరికైనా 2 లక్షల లోపు రుణమాఫీ కానీ వారు, 200 వరకు ఉచిత కరెంట్, 500కు సిలిండర్ రాని వారు దరఖాస్తులు ఇవ్వాలని, రాకపోవడానికి గల కారణాలు అధికారుల నుండి తెలుసుకొని అర్హత ఉంటే తప్పకుండా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు ఎవరికి లంచం ఇవ్వరాదని ప్రజలకు సూచించారు. కొల్లాపూర్ తాలూకాకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, జనాభా ప్రాతిపదికన అన్ని మండలాలకు గ్రామాలకు మంజూరు చేస్తామన్నారు. తొలి విడతలో ఎవరికైన రానిపక్షంలో మలి విడతలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎప్పటి నుంచో ఎంతో కష్ట పడుతున్న ప్రభుత్వం నుంచి ఎన్ని ఆర్థిక సహకారాలు అందిస్తున్న ఇంకా పేదవారుగానే మిగిలిపోతున్నారని అందుకు గల కారణం విద్య, వైద్యం, ఫంక్షన్లకు ఖర్చు చేయడమేనని వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉచితంగా పాఠాలు చెబుతున్నప్పటికీ ప్రైవేట్ పాఠశాలకు పంపించి వేల రూపాయలు నష్టపోతున్నారని, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులకు, ఫంక్షన్ లకు ఖర్చు చేసి అప్పుల్లో మునిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మేలుకోవాలని, సరైన నిర్ణయం తీసుకొని ప్రతి రోజూ గంట సేపు వ్యాయామం, మంచి భోజనం చేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. మండలంలో ఉన్న సమస్యలు అన్ని అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...**

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోగా చెక్కులు పంపిణీ చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి చెక్కులు అందేలా చూడాలన్నారు. చెక్కుల మంజూరులో అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ చేతివాటం ప్రదర్శిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. డి ఆర్ డి ఓ ఉమాదేవి జిల్లా పౌరసరఫరాల అధికారి విశ్వనాథ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో గోవిందరావు, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జడ్పీటీసీ రవికుమా,ర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఆహార భద్రత రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తిచేయాలన్నారు. ముఖ్యంగా పేద వారితో కలిసి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు భోజనం చేయాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం చేయనున్నట్లు తెలిపారు. పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దని, తేడా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులంతా రేషన్ దుకాణాలను సందర్శించాలని కోరారు.రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలించవద్దని మంత్రి సూచించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా రవాణాను వేగవంతం చేయాలని మంత్రి ఈ సందర్బంగా అధికారులకు సూచించారు. రేషన్‌బియ్యం రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి, సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి, 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ మేరకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించామని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ దుకాణాల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణాను వేగవంతం చేయాలని, రేషన్ దుకాణాల వద్ద అవసరమైన మేరకు బియ్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సంచుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సన్న బియ్యం పంపిణీపై ప్రభుత్వం చిత్తశుద్ధి చాటేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి రోజా రాణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### వక్ఫ్ బిల్లుకు ఆమోదం..

# చరిత్రాత్మక మలుపు

**ఢిల్లీ:** వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందింది. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. దీనిపై తాజాగా ప్రధాని మోడీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. "వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు. సామాజికఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలు" అని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. "గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టుబడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దాం" అని ప్రధాని పిలుపునిచ్చారు.సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్‌యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.

## భద్రాద్రి సీతమ్మకు సిరిసిల్ల చీర

**విశ్వంభర, సిరిసిల్ల :** శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని భద్రాద్రిలో నిర్వహించనున్న సీతారాముల కళ్యాణ వేడుకల కోసం సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు బంగారు పట్టు చీరను రూపొందించాడు.నేత కళాకారుడు వెల్లి హరిప్రసాద్ పది రోజుల పాటు శ్రమించి చేనేత మగ్గంపై బంగారు పట్టు చీరను నేసాడు. వన్ గ్రాం గోల్డ్ ఇరి పట్టు దారంతో ఏడు గజాల చీరను గ్రా.800 బరువులో ఉండేలా తయారు చేశాడు.చీర కొంగులో ఆలయ మూల విరాట్ దేవతామూర్తులు, బార్డర్లో శంకు చక్రతామాలు, హనుమంతుడు, గర్తత్మంతుడు, శ్రీరామ నామాలు ఉన్నాయి. 'శ్రీరామ రామ రామేతి'.. శ్లోకం చీరపై 51 సార్లు కనిపిస్తుంది.నేడు భద్రాద్రికి వెళ్లి ఈ అరుదైన చీరను ప్రభుత్వం కొనుగోలు చేసి దేవాదాయ శాఖకు అందించాలని సంబంధిత అధికారులను కోరనున్నట్లు తెలిపారు.: "ఏటా సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు నేసే అవకాశం సిరిసిల్ల నేతన్నలకు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నానని" హరిప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

## నకిలీ విత్తనాలపై కఠిన నిబంధనలు అమలు చేయాలి

### ప్రభుత్వానికి రైతు కమిషన్ సూచన



**విశ్వంభర, హైదరాబాద్ :** ఇటీవల ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనాల తో తీవ్రంగా నష్టపోయిన గిరిజన రైతుల సంఘటన నేపథ్యంలో తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి వ్యవసాయ ,రైతు సంక్షేమ కమిషన్ నివేదిక ఇచ్చింది. రాష్ట్ర సచివాలయంలో సీఎస్ ను కలిసిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు భవానీ రెడ్డి, భూమి సునీల్, వ్యవసాయ శాస్త్రవేత్త రామాంజనేయులు.. ప్రతిపాదన లేఖను అందించారు. ఏటూరు నాగారం ఏజెన్సీ ప్రాంతంలో మొక్కజొన్న విత్తన సాగుచేస్తున్న రైతులు తీవ్ర కష్టనష్టాలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఈ సంఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే రైతు కమిషన్ నిజనిర్ధారణ కమిటీ వేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే నష్టపోయిన రైతులకు తగు నష్టపరిహారం చెల్లించే చర్యలను జిల్లా యంత్రాంగం చేపట్టింది.

ములుగులో జరిగిన సంఘటన విత్తన, మార్కెట్ చట్టాల లోపాలను ఎత్తిచూపుతున్నాయని కమిషన్ తన లేఖ ద్వారా స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. గత ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ల చట్టాలకు చేసిన కొన్ని సవరణలు.. రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ మార్కెట్ల చట్టం, విత్తన చట్టం లో తేవాల్సిన మార్పులపై వ్యవసాయ కమిషన్ పలు సూచనలు చేస్తూ.. చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారికి నివేదిక అందించింది.

1. వ్యవసాయ మార్కెట్ల చట్టంలోని కాంట్రాక్టు వ్యవసాయానికి సంబంధించిన సెక్షన్ 11ఏ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్పు చేసి, కంపెనీలకు ఎలాంటి బాధ్యత లేకుండా ఆర్గనైజర్ల వ్యవస్థను తీసుకొచ్చింది.

ఇప్పుడు ఈ సెక్షన్ ను సవరించి 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన నిబంధనను కొనసాగించాలని సూచించింది.

2. కేంద్రం చేసిన విత్తన చట్టంలో నకిలీ విత్తనాల తయారీ, అమ్మకాలు చేసే కంపెనీ లపై చర్యలు తీసుకోడానికి కఠిన తరమైన నిబంధనలు లేవు.

3. మహారాష్ట్ర చేసినట్లుగా విత్తన చట్టం సవరించి నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది

4. రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న వ్యవసాయ శాఖ పేరును వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ గా మార్చాలని కమిషన్ సూచన చేసింది.

## పార్టీ వీడిన వారిని మళ్లీ చేర్చుకోం..

**- బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్**

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** 'వాడు వీడు భిక్ష వేస్తే తాను సీఎం సీట్లో కూర్చోను. వచ్చే మూడేళ్లూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో కొనసాగుతుంది. ప్రభుత్వాన్ని కూల్చే పిచ్చిపిచ్చి పనులు మేం చేయబోం' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని ఫాంహౌజ్‌లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మధ్యలో వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చెప్పినా తాము ఆ పనికి ఒప్పుకోబోమని అన్నారు. అలా మధ్యలో తాము అధికారాన్ని తీసుకోబోమని అన్నారు. జనరల్ ఎన్నికల్లోనే తేల్చుకుంటామని.. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటామని అన్నారు.

**వారిని మళ్లీ చేర్చుకోం**

పార్టీని వీడిన వారిని తిరిగి పార్టీలోకి చేర్చుకోమని కేసీఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి పోయిన వారు వస్తామంటే తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తమకే చాలా మంది లీడర్లు ఉన్నారని.. వారికే అవకాశాలు ఇస్తామని చెప్పారు. కొత్త వారిని తయారుచేసుకుందామని అన్నారు. రాష్ట్రంలో పలు సీట్లకు ఉప ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ గెలుపొందడం ఖాయమన్నారు. అలాగే.. మనకు బీజేపీ, కాంగ్రెస్ ఎవరూ పోటీకాదన్నారు. కాంగ్రెస్ పాలనను అనుభవిస్తున్న ప్రజలు పదేళ్ల దాంక మళ్లీ దానికి ఓట్లు కూడా వేయరన్నారు. వ్యవసాయం, నీరు, కరెంటుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుకే ప్రజలు ఎన్నికల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని.. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా.. ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పీడ పోతుందా అని చూస్తున్నారని అన్నారు. మళ్లీ వారు బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని చెప్పారు.

**మోడీకి గర్వం పెరిగింది**

దేశంలో మూడో సారి ప్రధానిగా అధికారం చేపట్టిన మోడీకి బాగా గర్వం పెరిగిందని కేసీఆర్ అన్నారు. తనకు తానే మేధావిని అని అనుకుంటున్నారని.. చివరకు ఆర్ఎస్ఎస్ కంటే తానే గొప్ప అనే భావనతో ఉన్నారని కేసీఆర్ చెప్పారు. ఈ విషయాన్ని ఆర్ఎస్ఎస్ సైతం గుర్తించిందని, ఆయన మీద తీవ్ర వ్యతిరేకతతో ఉన్నదని అన్నారు. ఇటు దేశవ్యాప్తంగానూ మోడీపై వ్యతిరేకత వచ్చిందన్నారు. మోడీ అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ అయ్యారని చెప్పారు. ఇక దేశంలో, రాష్ట్రంలో బీజేపీ పని అయిపోయినట్లేనని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్ రావు, వాణి దేవి, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, డి.సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్‌రెడ్డి, డా. మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి, జయసింహ, మన్నె క్రిశాంక్, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలబీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా.ఎన్ గౌతమ్ రావు



**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా.ఎన్.గౌతమ్ రావును బరిలో నిలపాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయించింది.సోషియాలజీలో డాక్టరేట్ పొందిన గౌతమ్ రావు విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఛైర్మన్ గా ఉన్నారు. గతంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ గా పనిచేశారు. ఈ స్థానానికి ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, 25న ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. కాగా ఓటర్లు 110 మంది. ఇందులో ఎంఐఎం బలం 49. పోటీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇప్పటివరకు ప్రకటన జారీ చేయలేదు. దీంతో బీజేపీ నేతలు ఎన్.గౌతంరావును పోటీకి నిల్పి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంకు తొత్తులనే సందేశం ఇవ్వాలనే భావనతో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్ లిబర్టీ కూడలి సమీపం లోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తో కలిసి డాక్టర్ ఎన్ గౌతమ్ రావు నామినేషన్ నేషన్ వేశారు.

## బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ బ్రౌచర్ ప్రారంభించిన దర్శకుడు సుకుమార్



**విశ్వంభర, హైదరాబాద్:** తుక్కుగుడా ఓ ఆర్ అర్ సమీపంలోని లెమూర్ రోడ్ లో 20 ఎకరాల్లో బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ గ్రీస్ వైభవం నుండి ప్రేరణ పొందిన ఆర్కిటెక్చరల్ మాస్టర్ పీస్ బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ కు సంబంధించిన బ్రౌచర్ ను ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లోని అన్వయా కన్వెన్షన్‌లో శుక్రవారం ముఖ్య అతిథులు పుష్పా దర్శకుడు సుకుమార్, జాతీయ అవార్డు గ్రహిత డైరెక్టర్ వంశి పైడిపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఎకరాల్లో బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ ఆహ్లాదకరమైన వాతావరణంలో అధునాతన సౌకర్యాలతో అల్ట్రాలగ్జరీ జీవితాన్ని గడిపేలా 4 & 5 బిహెచ్కె ఈస్ట్ ఫేసింగ్ విల్లాస్ సుమారు లక్ష ముప్పైతొమ్మిది వేల చదరపు అడుగులలో ఏర్పాటు చేసిన విల్లాస్ హైదరాబాద్ కి ఇది ఒక గేమ్ చేంజర్‌గా అవుతుందని ప్రశంసించారు.

బ్రిడ్జ్ గ్రూప్ డైరెక్టర్ ఉజ్వాల్ రావు మాట్లాడుతూ.. "మేము గ్రీస్‌కు చెందింన అసమానమైన అందం, చక్కదనాన్ని హైదరాబాద్‌కు తీసుకురావాలనుకున్నాము. బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ యొక్క ప్రతి అంశం, దాని అద్భుతమైన ఎలివేషన్స్, హస్త కళా మాగ్నిఫికేషన్ ఈ ప్రాజెక్ట్ ప్రతిబింబిస్తుంది. ప్రతి విల్లా మన్నిక, స్థిరత్వం, విలాసంగా ఉండేలా తగుజాగ్రత్తలు నాణ్యమైన ముడిపదార్థాలు, వస్తువులను నిర్మాణంలో వినియోగించినట్లు తెలిపారు.

డైరెక్టర్ విక్రమ్ మాట్లాడుతూ.. "మేము ఉత్తమమైన, అత్యాధునిక నిర్మాణ పద్ధతులను అనుసరించి పర్యావరణానికి అనుకూలంగా లగ్జరీ గృహాలను నిర్మిస్తున్నట్లు వివరించారు. బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ మొదటి రకమైన పోడియం పార్కింగ్ భావనకు మార్గదర్శకత్వం వహిస్తుంది, ఇది గేటెడ్ కమ్యూనిటిలో పూర్తిగా ట్రాఫిక్ రహిత వాతావరణంలో ఏర్పాటు చేశామన్నారు.

## కళాత్మక పోటీల్లో గురుకుల విద్యార్థుల హవా

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** దేశవ్యాప్తంగా ముంబై కి చెందిన డ్రీం ఫ్యామిలి అనే కళారంగ సంస్థ ప్రతి ఏడాది వివిధ కళలకు సంబంధించి పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సహకరంగా పలు అవార్డులను అందిస్తోంది. ఈ పోటీల్లో ఏదులాబాద్ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గురుకులాల కార్యదర్శి డా. అలుగు వర్షిణి హర్షం వ్యక్తం చేసారు. గురుకుల విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు , కళలు లాంటి పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో పోటీ పడి అవార్డులు సాధించడం పట్ల విద్యార్థులను , కళాశాల సిబ్బందిని ఆమె అభినందించారు. డ్రీం ఫ్యామిలి సంస్థ నిర్వహించిన పోటీల్లో భాగంగా ఈ ఏడాది మార్చినెలలో ఆన్ లైన్ లో నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా మొత్తం 271 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఇందులో 29 మంది తెలంగాణ రాష్టం నుండి ఒక్క ఏదులాబాద్ గురుకుల బాలుర జూనియర్ కాలేజ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి అవార్డులను కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో చేతి వ్రాత , డ్రాయింగ్ , కలరింగ్ , కొలెజ్ ( ఛాయా చిత్రాలు ,కాగితం ముక్కలు ,ఫాబ్రిక్ లేదా ఇతర వస్తువులు వంటి వివిధ పదార్థాలను కలిపి కొత్త చిత్రాన్ని రూపొందించడం) బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ ,కార్టూన్ డ్రాయింగ్ లాంటి 6 విభాగాల్లో నిర్వహించిన పోటీలో ఏదులాబాద్ గురుకుల విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని, విశేష ప్రతిభ కనపరచడంతో ఈ అవార్డులను కైవసం చేసుకున్నారని డ్రాయింగ్ టీచర్ స్నిగ్ధ తెలిపారు. ఈ పోటీలో పాల్గొన్న ఏదులాబాద్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు గోల్డ్ మెడల్ సాధించినట్టు డ్రీం ఫ్యామిలి సంస్థ ఏదులాబాద్ కాలేజ్ ప్రిన్సిపాల్ కు ఒక లేఖ ద్వారా తెలిపారు.




# హెచ్‌సీ భూముల విషయంలో రాద్ధాంతం చేస్తున్న ప్రతిపక్షాలు

- బీఆర్ఎస్, బీజేపీలు విద్యార్థులను రెచ్చగొడుతూ దుష్ప్రచారానికి తెరలేపారు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**విశ్వంభర, వరంగల్ బ్యూరో :** హెచ్‌సీ భూముల విషయంలో బీఆర్ఎస్, బీజేపీలు విద్యార్థులను రెచ్చగొడుతూ దుష్ప్రచారానికి తెరలేపాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ధ్వజమెత్తారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పన కు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరు కాగా పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు అనేక కుట్రలకు పాల్పడుతున్నాయని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళ్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలను ఉద్దేశించి అన్నారు. హెచ్‌సీ భూముల్లో పర్యావరణానికి విఘాతం కలగజేస్తున్నామని బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని అన్నారు. పార్టీ సభ కోసం వరంగల్‌లోని ఆజం జాహి మిల్లు స్థలంలో వందల సంవత్సరాల నాటి మర్రిచెట్లను సైతం నరికిన చరిత్ర ఆ పార్టీకుందని అన్నారు. అంతకముందు వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగ జరిగిన సభలో మంత్రి మాట్లాడారు.

**ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం..**

రాష్ట్రంలోని 30 లక్షల మంది యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు ముందుకెళ్తోందన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ,ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు.

**రానున్నది డిజిటల్ యుగం..**

భవిష్యత్ అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని మంత్రి తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. సమీప భవిష్యత్‌లోనే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**ఐదువేల ఉద్యోగాలు కల్పిస్తాం : ఎమ్మెల్యే రేవూరి**

నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తులోనూ జాబ్ మేళాలు నిర్వహిస్తామని, వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడం, శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా కృషి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాలో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తదితరుల చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు. కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ ఓ అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# 'ఆ నెమళ్ళు అరుస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి'

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం




**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** రాష్ట్రంలో విధ్వంసకర పరిపాలన కొనసాగుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. 'నెమళ్ళు అరుస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి. లేళ్లకు నిలువ నీడ లేకుండా చేస్తున్నరు. చెట్లను నరికి ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నరు' అని కంచ గచ్చిబౌలిలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేశారు. దాశరథి శత ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ జాగృతి రూపొందించిన 'ఆ చల్లని సముద్ర గర్భం' దృశ్యగీతాన్ని హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో తెలంగాణలో 7.7 శాతం అడవులు పెరిగాయని, ఇప్పుడు రాష్ట్రంలో చెట్లను పీకేసే పరిపాలన సాగుతున్నదని తెలిపారు.

ఈ ప్రకృతి విధ్వంసానికి వ్యతిరేకంగా తెలంగాణ నేలమీద మరో ఉద్యమం జరుగుతున్నదని, ఈ ఉద్యమంలో ప్రజలంతా, విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం తెలంగాణ సోయితో పరిపాలన జరగడం లేదనీ, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చిన దౌర్భాగ్యమైన ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్, సరస్వతి పరిషత్ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, కవి, రచయిత కాంచనపల్లి గోవర్ధన్ రాజు, జాగృతి జనరల్ సెక్రటరీ నవీన్ ఆచారి, యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్లా శివ శంకర్, పాత్రికేయుడు పరాంకుశం వేణుగోపాల స్వామి, రచయిత మిట్టపల్లి సురేందర్, సింగర్ మానుకోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల భద్రతకు భరోస

- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలం
- అప్షన్లతో వస్తున్న జీపీవోలు సర్వీసు పరమైన అభద్రతకు గురికావద్దు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి



**విశ్వంభర, జగిత్యాల:** ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే పదోన్నతులు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణమైతుందన్నారు. ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికి కామన్ సర్వీస్ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వచ్చిట్లుగానే ప్రతి జీపీవోకు పదోన్నతులు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన

**భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర**

రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ సీఎం కు వివరించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యత ను వివరించడం జరిగిందని తెలిపారు. జేఏసీ వినతిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్ పాల్గొన్నారు.

## వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవంలో సందడిచేసిన బాలకృష్ణ, మీనాక్షి చౌదరి



**విశ్వంభర, హైదరాబాద్ :** వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇది జాతీయ దుస్తుల ప్రియులకు స్వర్గధామం. ఈ కార్యక్రమానికి లెజెండరీ నందమూరి బాలకృష్ణ, మీనాక్షి చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై గ్రాండ్ ఓపెనింగ్ చేశారు. మణిదీప్ ఏచూరి & డా. స్పందన మద్దుల యాజమాన్యంలో వారాహి సిల్క్స్ మరొక బ్రాంచ్ ను వేడుకగా నిర్వహించారు. KPHB రోడ్ నెం 1 లో నాలుగు అంతస్తుల షోరూమ్‌లో ప్రత్యేకమైన ఎంపిక చేయబడిన చీరలను అందిస్తుంది. మీరు నాణ్యమైన కంజీవరం, బనారసీలు, పోచంపల్లి, అధునాతన డిజైనర్ చీరల కోసం వెతుకుతున్న వారికి ఇది ఒక చక్కని వేదికగా ఉంది. కేవలం రూ.999 నుంచే ఇక్కడ అద్భుతమైన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. కస్టమర్‌ల కోసం రూ.15,000 లేదా అంతకంటే ఎక్కువ విలువైన కొనుగోళ్లపై 22 Ct గోల్డ్ కాయిన్‌ను ఉచితంగా అద్భుతమైన లాంచ్ ఆఫర్‌ను నిర్వాహకులు ప్రకటించారు.

## బీఆర్ఎస్ నాశనం అయిందే పల్లా రాజేశ్వర్ రెడ్డి వల్ల : కడియం శ్రీహరి



**విశ్వంభర, వరంగల్ :** కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిమరో సారి బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. కేసీఆర్ వల్లే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి కడియం శ్రీహరి చేసింది శూన్యం అని బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డిఓ కార్యక్రమంలో మాట్లాడారు. తాజాగా పల్లా రాజేశ్వర్ వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కడియం పేర్కొన్నారు. పల్లా మాటల్లో పూర్తిగా అహంకారం కనిపిస్తోంది తప్ప ఏ మాత్రం నిజం లేదని మండిపడ్డారు. 24 గంటలూ కేసీఆర్ వెంట ఉండి.. ఆయనను, బీఆర్ఎస్ పార్టీని సర్వ నాశనం చేసింది పల్లా రాజేశ్వర్ అని ఆరోపణలు చేశారు.పల్లా మాటలు విని కేసీఆర్ పరిపాలన పక్కదారి పట్టిందని, అందుకే తెలంగాణ ప్రజలు కర్రుకాల్చివాత పెట్టారని తెలిపారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆస్తులు కూడబెట్టుకున్న పల్లాకు నా గురించి మాట్లాడే హక్కు లేదని కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని సవాల్ విసిరారు. అధికారం పోయినా ఇంకా అహంకారపు మాటలు తగ్గలేదని పేర్కొన్నారు.

## ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అదృశ్యం!

**విశ్వంభర హైదరాబాద్:** బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అదృశ్యమయ్యారు. న్యూ బోయిన్‌పల్లి ఏడుగుళ్ల సమీపంలో నివాసం ఉండే మహేశ్, ఉమా దంపతులు, వారి ముగ్గురు పిల్లలతోపాటు సంధ్య అనే మరో కుటుంబ సభ్యురాలు అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. మహేశ్ స్థానిక నీటి సరఫరా కేంద్రంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. వీరి ఇంటికి సంధ్య గురువారం ఉదయం వెళ్లింది. మహేశ్, ఉమా.. వారి పిల్లలు రిషి, చైతు, శివన్ సంధ్య ఒకేసారి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో ఇంటి యజమాని ఉమా సోదరుడు భిక్షపతికి సమాచారం ఇవ్వడంతో అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆ ఆరుగురు ఆటో బుక్ చేసుకొని బోయిన్‌పల్లి నుంచి ఎంజీబీఎస్ స్టేషన్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి ఎటు వెళ్లారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సీసీ కెమెరాల ఆధారంగా ఆరుగురి ఆచూకీ తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# కార్పొరేట్ కంపెనీల్లో పనిచేయాలంటే అవి తప్పనిసరి : గూగుల్ మాజీ అధికారి



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** కార్పొరేట్ కంపెనీలు తమ ఇంటర్వ్యూల సెలక్షన్ కోసం స్కిల్, విల్, కల్చర్ లను చూస్తారని, యువత వీటిని అలవరచుకుంటే ఉద్యోగాలు పొందడం సులభమని గూగుల్ అండ్ డెల్ కంపెనీలలో సుదీర్ఘకాలం పనిచేసి ప్రస్తుతం 2 ఎక్స్ ఫౌండర్, సీఈఓగా పనిచేస్తున్నకిరణ్ బాబు అన్నారు. ఛాట్ జీపీటీ టీమ్ ప్రమోటర్లలో ఒకరైన కిరణ్ బాబు 2012 లోనే తమ టీమ్ గూగుల్ లో పనిచేస్తున్నప్పుడు టి అంటే ట్రాన్స్ ఫార్మర్ గా గుర్తించి డెవలప్ చేసిన ఛాట్ జీపీటీ నేడు కోట్లాది మంది వాడుతున్నారని, యువతలో పనిచేసే స్కిల్ తో పాటుగా అంకితభావంతో పనిచేసే విల్ కూడా ఉండాలని, కస్టమర్లతో కనెక్ట్ అయిపోయే కల్చర్ ఉన్నపుడు ప్రపంచం వారికీ రెడ్ కార్పెట్ వేస్తుందన్నారు. ఇందుకు ఉదాహరణ ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగం దిగ్గజాలైన గూగుల్ కంపెనీకి సుందర్ పిచ్చాయ్ సీఈఓ గా ఉంటే, మైక్రో సాఫ్ట్ కంపెనీకి సత్య నాదెళ్ల ఛైర్మెన్ అండ్ సీఈఓ గా పనిచేస్తున్నారన్నారు. ప్రైమ్ మినిస్టర్ కౌశల్ వికాస్ యోజన, స్కిల్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్, నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో జంటనగరాల్లో గుర్తించిన కాలేజీ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్ తదితర స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులను నిర్వహిస్తున్న గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా 3వ స్కిల్ స్నాతకోత్సవం శుక్రవారం 4 ఏప్రిల్, 2025న జరిగింది.ఈ సందర్భంగా హాజరైన కిరణ్ బాబు మాట్లాడుతూ, ప్రపంచ ఎకానమీ వంద ట్రిలియన్ డాలర్లుంటే, ఇండియా ఎకానమీ 3.5 ట్రిలియన్ డాలర్లు ఉందని, 2030 నాటికీ ప్రపంచ ఎకానమీ మరొక 16 ట్రిలియన్ డాలర్లకు పెరిగితే ఇండియా మరొక్క ట్రిలియన్ డాలర్లకు మాత్రమే పెరిగే అవకాశం ఉందని, 'డోంట్ థింక్ స్మాల్.. థింక్ బిగ్' అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఐటీ సలహాదారుల్లో ఒకరైన డాక్టర్ ఆర్. హఫీజ్ భాషా మాట్లాడుతూ స్టార్ట్ అప్ లను ప్రారంభించే యువత కోసం ప్రభుత్వం ఎదురు చూస్తున్నదన్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే వందకు పైగా ఇంక్యూబేషన్ సెంటర్లున్నాయని, యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఇవి ఉపయోగపడతాయన్నారు. అలుమినస్ ఐఐటీ రూర్కీ కో ఫౌండర్ ప్రమోద్ చింతపెంట ఐటీ రంగంలో వస్తున్న నూతన మార్పులపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. హెల్త్ కేర్, ఈ కామర్స్, ఫైనాన్స్, ఈ గవర్నెన్స్ ,లతో పాటుగా వ్యవసాయం, రవాణా తదితర రంగాల్లో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ చొచ్చుకుపోయిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. టెక్నాలజీపై పట్టు సాధించినప్పుడే యువత ఇతరులకు ఉపాధి చూపించినవారవుతారన్నారు. సెయింట్ జోసెఫ్ కాలేజ్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ యువత సమయానికి విలువ ఇవ్వాలన్నారు. ప్రతి క్షణం గొప్ప ఆలోచనలతో ఉండాలన్నారు.ఇంజనీరింగ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు మాట్లాడుతూ మరొక 4800 మంది విద్యార్థులకు ఒక హైదరాబాద్ నగరంలోనే కాకుండా దేశంలో గుర్తించిన మరికొన్ని నగరాల్లో కూడా తమ కాలేజ్ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని తమ కాలేజీ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. యువతలో అద్భుతమైన ఆలోచనలు దాగివుంటాయని, ప్రపంచానికి ఒక వినూత్న టక్నాలజీ అందించాలంటే వారిలో దాగిన ఆ విజ్ఞాన సంపదను వెలికి తీసినప్పుడు మాత్రమే ప్రయోజనంగా ఉంటుందన్నారు.సమావేశంలో విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, సెయింట్ జోసెఫ్ పీజీ అండ్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు 107 మందికి స్కిల్ సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు. కాలేజ్ ఛైర్మెన్ లక్ష్మి నారాయణతో పాటుగా పలువురు ఫాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఫాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం సెల్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ పి.సాయి కిషోర్, జూనియర్ ఫ్యాకల్టీ బి. మోహన్, సన్వేష్ కుమార్ అధ్యర్యంలో జరిగింది.

# దుమారం రేపుతున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు

- ఆందోళనలలో ముస్లిం సమాజం
- ముస్లింలకు మేలుచేసేందుకే అంటున్న బిజెపి
- ఇది రాజ్యాంగ వ్యతిరేకమంటున్న ప్రతిపక్షాలు

**"2025 కేంద్ర వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఎగువ సభ, దిగువసభలో ఆమోదం పొందింది. సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లు 2025 పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దగ్గర నుంచి ప్రతిపక్ష పార్టీలు దీన్ని విభేదిస్తున్నాయి. ప్రభుత్వం ముస్లింలకు హక్కును కల్పిస్తుందని వాళ్లందరినీ ఏకతాటిపై నడిపిస్తుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ప్రతిపక్షం మాత్రం ఇది రాజ్యాంగ వ్యతిరేకమని ముస్లింలను ద్వితీయ శ్రేణికింద పరిగణలోకి తీసుకుంటూ వారిని విభజించే చర్యకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని ఖరాఖండిగా చెబుతోంది. మొత్తానికి పార్లమెంటులో 125 మంది ఆమోదం తెలుపగా 95 మంది వ్యతిరేకతను బాక్స్ బోర్డు సవరణ బిల్లుకు తెలియజేశారు. మతం మీద అర్ధరాత్రి రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొందింది.ఎగువసభ దిగువసభలో ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి ఆమోదముద్రతో రాజ్యాంగబద్ధంగా సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లు పరిగణనలోకి తీసుకోబడుతుంది.**

నిజానికి ముస్లింల అనేక నియమ నిబంధనలతో ఉంటుంది. బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కొక్క మత విశ్వాసాలను విభజిస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే పనిలో నిమగ్నమై రాష్ట్రాలపై ముఖ్యంగా దక్షిణ ఇండియాలో హిందీ భాషను రుద్దుతూ కచ్చితంగా అధికార భాషగా ప్రకటించాలని బిజెపి ప్రభుత్వం చూస్తుంది. బిజెపి ప్రభుత్వంలో అటు క్రిస్టియన్లకు ఇటు మైనారిటీలకి రాజ్యాంగపు హక్కులను కాలరాసే ప్రయత్నంలో సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లు తీసుకొచ్చిందని ప్రతిపక్షాలు ఘంటాపరంగా చెబుతున్నప్పటికీ, అధికార పక్షం మాత్రం అర్ధరాత్రి 12 గంటలకి సెంట్రల్ వక్స్బోర్డు సవరణ బిల్లును ఆమోదం తెలపడం రాష్ట్రపతికి అందజేయడం,

**ఆ పనులు జరిగిపోతూనే ఉన్నాయి..**

వాస్తవానికి సెంట్రల్ కౌన్సిల్లో ముస్లింలకి రెండు స్థానాలు, హిందువులకి నాలుగు స్థానాలు, మిగతా వారికి మరొక స్థానం ఉంటుంది దీనివల్ల ముస్లింలకి ఇలాంటి హాని గాని జరగదు. అని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రాజ్యాంగానికి లోబడి రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వం పనిచేసే విధానానికి ఎప్పుడో స్వస్తి పలికిందని చెప్పాలి. ఎందుకంటే బిజెపి ప్రభుత్వంలో ఒకవైపు నక్సలిసాన్ని ఏరి పారేస్తూ ఛత్తీస్‌గఢ్‌లో మారణ హోమాన్ని సృష్టిస్తూ ఏరువేత కార్యక్రమాన్ని సక్సెస్ చేసుకుంది బిజెపి ప్రభుత్వం. ఇంకోవైపు తెలుగు రాష్ట్రాల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతూ హత్యలకు దారి తీసే విధంగా భయంకరమైన పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రజలు ఉండేలా వాతావరణ పరిస్థితిని మార్చేస్తోంది. అలాగే ముస్లిం తలాకును కూడా తీసేసిన బిజెపి పార్టీ ఈరోజున 2025 సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లు ద్వారా పూర్తిగా వర్క్స్ భూములను కూడా మింగే ప్రయత్నం కూడా మానుకోవట్లేదనేది వాస్తవం... నిజానికి దేశంలో వర్క్స్ బోర్డ్లు ఎంతో విలువైన భూములుగా ఉన్నాయి. వాటిని ఎలాగైనా



కాజేయాలని ఉద్దేశంతోటే 2025 సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లుకు బిజెపి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సెంట్రల్ బాక్స్ బోర్డు సవరణ బిల్లు ద్వారా ముస్లింలలో మత విశ్వాసాలను దెబ్బ కొట్టడం వారిని విభజించి వేరుగా పరిపాలించడం కచ్చితంగా జరుగుతుంది.దేశంలోనే ముస్లింలపై ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలో 2025 వర్క్స్ బోర్డు సవరణ బిల్లుకు కాలు దువ్వడం ముస్లింలను వేరుచేసి వారిని దేశం నుండి లేకుండా చేయడం అనేది ఒక వైపు నుంచి వస్తున్న వాదన... దీనిపై కాంగ్రెస్ పార్టీ డీఎంకే వైఎస్సార్సీ పార్టీ తదితర పార్టీలు వివేదిస్తున్నప్పటికీ 128 మెజారిటీ ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును రాష్ట్రపతి దగ్గరికి పంపింది.

బిజెపి పాలిత ప్రాంతాల్లో ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో ఆడపిల్లలపై అత్యాచారాలు ఇతర మతస్తులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో బిజెపి చేసే ప్రతి పనిని ప్రజాస్వామ్యంలోనే ప్రజా సంఘవాదులు ఎవరు హర్షించడం లేదు. ఒక్క సెంట్రల్ వర్క్ సవరణ బిల్లు మాత్రమే కాకుండా గతంలో బిజెపి ప్రభుత్వం చేసిన ప్రతి పనిలో మైనారిటీలకు వ్యతిరేకంగానే పని చేస్తుంది. ఇదే విషయం రాష్ట్ర బిజెపి నేతలు పదేపదే చెబుతున్న వాస్తవాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవచ్చు. ముస్లింలు సామాజిక, ఆర్థిక రాజకీయ హక్కులను కోల్పోతుందని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఎంఐఎం పార్టీ చెబుతున్నప్పటికీ వారి మాటలు బుట్ట దాఖలు గానే వెళ్లిపోతున్నాయి. భారతదేశం సర్వ మతాలతో సెక్యూరితంగా ఉందంటున్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు తన పని తాను చేసుకోబోతూనే ఇంకోవైపు సెక్యూలరిజం పేరుతో ఇతర మతస్తుల ఏరివేతను ప్రారంభిస్తుంది. బిజెపి ప్రభుత్వంలో ప్రధానమంత్రి ది ఒకదారి ఉంటే హోం మంత్రి అమిత్ షాది అన్నీ తానే చేస్తున్నట్టుగా పనిచేస్తుందని బహిరంగంగానే వినిపిస్తున్న వాస్తవం..

2025 వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు అంటే పూర్తిగా మైనారిటీల హక్కులను కాల రాయడం వారి సంస్కృతి సాంప్రదాయాలను రూపుమాపడం వారిని విభజించి బలహీనపరచడం అంటూ ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్న మెజారిటీ లేకపోవడం వలన 2025 సెంట్రల్ వర్క్ సవరణ బిల్లు ఆమోదం పొందింది ముస్లింలు దేశద్రోహులా.. వారిని భారతదేశంలో లేకుండా చేయాల్సిన అవసరం ఉందా...!?

భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటినుండి భారతీయ విషయంలోని ముస్లింలందరూ మేరా భారత్ మహాన్ అంటూ కొంతమంది తమ దేశభక్తిని చాటుకుంటున్న మన దేశంలో ఇతర దేశాల నుంచి వచ్చిన దేశద్రోహులు ముస్లిం మైనారిటీ లో నుంచే రావడం భారతదేశంలో నివసిస్తున్న ముస్లింలకు మరకగా మారిపోతుంది... ఇంకవైపు బీజేపీ ప్రభుత్వం వరుసగా మూడుసార్లు కేంద్ర ప్రభుత్వం లో అధికారం చలాయించడం ముస్లిం మైనారిటీలకు మింగుడు పడడం లేదు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నేతల మాటల తీరు చూస్తే వారిని బీసీలకు కలపడం ససేమిరా ఒప్పుకోకపోవడం మనందరికీ తెలిసిన విషయమే... భారతదేశంలో నివసిస్తున్న ముస్లింలు అందరినీ తప్పు పట్టడం అది మంచి పద్ధతి కాదు. ముస్లిమేతర భారతదేశాన్ని చూడాలన్న బిజెపి కలలు ఆ దిశగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న పరిపాలన దీనికి సామీప్యంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా కేంద్రంలో బిజెపి పార్టీ తీసుకువచ్చిన 2025 సెంట్రల్ వర్క్ సవరణ బిల్లు ముస్లిం మైనారిటీల మత విశ్వాసాలకు వాళ్ళ హక్కులకు భంగం కలిగిస్తుంది.. విచిత్రం ఏంటంటే కేంద్ర మంత్రి రిజుజు తోనే సెంట్రల్ వర్క్స్ బోర్డ్ సవరణ బిల్లును ప్రవేశ పెట్టడం కొసమెరుపు...



- ఖలీల్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య (టీఎఫ్టీయూ)

# తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యారంగం కీలకం

కాళోజీ ఇవాళి విద్యారంగం గూర్చి చెప్పిన హాస్యోక్తి, బడికెళ్తున్న పిల్లల్ని... బడికి పుస్తకాల సంచుల్ని, టిఫిన్ కారి యర్స్ను మోస్తూ గొరగొర బడికి తమ పిల్లల్ని గుంజుకెళ్తున్న తల్లుల్ని చూస్తున్నప్పుడు గుర్తొస్తుంది. ఓ తాతా మనవడు నడిచి వెళ్తుంటే, ఎదురుగా ఓ మేకను పలుపుతో గుంజుకెళ్తున్న మనిషిని, ఆ మేక మొరాయిస్తూ దు:ఖిస్తున్న దృశ్యాన్ని చూసి, తాతా తాతా ఎందుకు ఆ మేక ఏడుస్తుందని అడిగితే, దాన్ని 'కబేళా'కు తీసుకెళ్తున్నాడు, అందుకే అది దు:ఖిస్తున్నది, అనడంతో.. అంతేనా? దాన్ని 'బడి'కి తీసుకెళ్తుండేమో అనుకున్న' అన్న ఆ పిల్లగాడి ఆవేదన ఇవాల్టి మన విద్యారంగానికి నిదర్శనంగా మారింది.

ఆ బడి ఇన్నాళ్లు... 'చలం' మ్యూజింగ్స్ , బడి తగలబడిపోతుంటే ఏడుస్తున్న పిల్లవాణ్ణి, ఎందుకు ఏడుస్తున్నావని అడిగిన తోటి పిల్లవాడికి, దు:ఖిస్తున్న పిల్లవాడు చెప్పిన సమాధానం బడి తగులబడుతుంది. కానీ బళ్ళో టీచర్ లేదు కదా? అన్న ఆ విద్యార్థి ఆక్రోశానికి ఇవ్వాల్టి విద్యారంగం ఇక అటు విద్యార్థికి అటు ఉపాధ్యాయునికి 'బలిపీఠం'గా మారిందని గుర్తించవలసిన సందర్భంగా ఈ రెండు సందర్భాలకు ఇవాళి ప్రభుత్వ పాఠశాలలు అందులో పనిచేసే నిబద్ధత సామాజిక అవగాహనకల్గిన కొద్దిమంది టీచర్లను మినహాయిస్తే, ఈ స్థితిని గూర్చి కనీసంగా ఆలోచించగల్గినవాళ్లు, అంతకంటే మార్చాలన్న సంకల్పం ఉన్న వాళ్ళు కనుమరుగైపోవడం ఇవాల్టి దౌర్భాగ్యం. ఇట్లాంటి స్థితిని మారుస్తుందన్న ఆశ, ఆశయాలు కల్గిన సంస్థగా ఆనాటి ఎడిటిఎఫ్', 'డిటిఎఫ్'గా మారుతున్న సందర్భంలో, గుంటూరులో జరిగిన తన మొదటి ఆవిర్భావ సదస్సులో ఎలుగెత్తిన కామన్ స్కూల్ విధానం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించింది. అందుకోసం పనిచేయడం తన లక్ష్యంగా ప్రకటించుకున్నది.

తెలంగాణ ఏర్పాటు అనివార్యమని అందుకోసం నిరంతరం పనిచేయాలన్న స్ఫూర్తిని ప్రొ॥జయశంకర్ సార్ వరంగల్ డిక్లరేషన్ సదస్సు అనంతరం టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావానికి చాలాముందుగా గుర్తించింది డిటిఎఫ్. ఇవాళ అనేకమంది తెలంగాణ గూర్చి మాట్లాడుతున్న వక్తల్ని, రాస్తున్న వ్యాసకర్తల్ని, పాటపాడుతున్న కళాకారుల్ని, బెల్లి లలిత లాంటి రాజ్య హింసకు వ్యతిరేకంగా 'తెలంగాణ గాన కోకిల'గా పాటలతో ప్రాణం పోయడానికి భువనగిరి రెండురోజుల తెలంగాణ పోరాట భూమికకు, నల్లగొండ జిల్లాలో విద్యారంగంలో పనిచేస్తున్న ఎందరో కార్యకర్తల కృషి, మొత్తంగా తెలంగాణ పోరా టానికి భూమయ్యసార్ లాంటి వాళ్ళ అమరత్వపు వారసత్వం ఇవ్వాల్టి తెలంగాణ బిల్లు పార్లమెట్లోకి వెళ్లడానికి కారణమైంది.

తెలంగాణ పున:నిర్మాణానికి విధ్వంసకర విధానాలతో పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు రేపటి తెలంగాణను కూడా బలిపెట్టకుండా డిటిఎఫ్ ఆలోచించవలసి ఉన్నది. తెలంగాణ పున:నిర్మాణం కోసం అడుగు ముందుకు వేయవలసి ఉంది. అందుకు ఆయా రంగాలతోపాటు కొఠారి అన్నట్లు "దేశభవిష్యత్తు తరగతిగదిలో రూపొందించబడాలి" అన్న సూక్తి తో రేపటి తెలంగాణ పున:నిర్మాణం తరగతి గదులనుండి, పాఠ్యాంశాల నుండి, ఆ పాఠ్యాంశాలకు జీవంపోసే టీచర్ల నుండి ఆ టీచర్లను



పాఠ్యాంశాల్ని నిర్వర్తించే రేపటి తెలంగాణ పాలకుల విధానాల గూర్చి చర్చించాల్సి ఉంది.

అట్లా ఆలోచించాల్సిన సందర్భంలో రెండు దశాబ్దాలకు పైగా అనేక ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల్లో విద్యా పరి రక్షణ కమిటి లాంటి సంస్థలో ఆలోచిస్తున్న "కామన్ స్కూల్" విధానం అన్న సుదీర్ఘ లక్ష్యం కోసం పాటుపడవలసే ఉంది. దేశవ్యాప్తంగా అందుకోసం జరుగుతున్న ఆందోళనల్ని మరింత ముందుకు తీసుకుపోవడంలో తెలంగాణ పునః నిర్మాణ నేపథ్యంలో పోరాడాల్సి ఉంది. అయితే కామన్ స్కూల్ విధానం ఇప్పటికిప్పుడు కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ విధానాలు విద్యారంగంలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న సందర్భంలో సాధ్యం కావడం అంత సులభంకాదు. అందుకోసం ఇప్పుడున్న విద్యారంగంలో తెలగాణ ఆవిర్భావ సందర్భంలో చేయదగిన మార్పులు, ఆచరించగలిగిన విధానాలపట్ల ఉపాధ్యాయ విద్యార్థి సంఘాలు దృష్టిని సారించవలసిన అనివార్యతను గుర్తించాలి. అయితే ఆం.ప్ర. పునర్విభజన బిల్లు పార్లమెటులో ఆమోదించపడి రాష్ట్రం ఏర్పడబోతుందన్న సందర్భంలో నూతనంగా ఏర్పడబోతున్న తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడబోయే పాలకులు ఇంతకాలం ఏ విధానాలను అనుసరించారో వాటిని కొనసాగించే వారసులే ఉంటారు కనుక సాధ్యం కాదు.

కాని తెలంగాణ ఏర్పడితే తెలంగదాణను కోరుకున్న ఉపాధ్యాయ, విద్యార్థి ఉద్యమ సంస్థలన్నీ విద్యా, ఉద్యోగ, వైద్య తదితర రంగాల్లో మార్పుల కోసమేనని ప్రచారం చేశారు. ప్రధాన భూమికను పోషించిన టిఆర్ఎస్ పార్టీ అధినేత 'కేసీఆర్' అనేకమార్లు "కేజీ టు పీజీ" ఉచిత విద్య అందరికీ అందుబాటులోకి తెస్తామని ప్రకటించాడు. చాలాసార్లు విద్యారంగ పరిరక్షణకోసం పరితపిస్తున్న ప్రొ॥హరగోపాల్ కూడా విద్యారంగంలో ఈ మార్పు కోసమైనా మార్పును ఆహ్వానించడం గమనించదగ్గ అంశం.

కేజీ విధానం అంటే ప్రాథమిక విద్యను, ఎల్కేజీ, యుకేజీల్తో మొదలుపెట్టే ఆంగ్ల భాషా వ్యామోహాన్ని, ఆంగ్లాన్ని బోధిస్తున్న ఉపాధ్యాయుడుగా వ్యతిరేకిని, ప్రాథమిక స్థాయి నుండి కనీసం పాఠశాల స్థాయి వరకు మాతృభాషలోనే విద్య రేపటి తెలంగాణాలో కొనసాగాలని కోరుకుంటాను.

పూర్వ ప్రాథమిక విద్య విద్యాహక్కు చట్టంలో పొందుపర్చుకున్న 0 నుండి. 18 సం॥ల వరకు ఐక్యరాజ్యసమితి ఆమోదం మేరకు బాలలుగా గుర్తిస్తూ రెసిడెన్షియల్ పద్ధతలో (టీచర్లు, విద్యార్థులు) కులాల ప్రాతిపదికన (ఎస్సీ, ఎస్టీ, బీసి) హాస్టల్స్ కాకుండా విధిగా విద్యార్థులందరికి తెలంగాణలో ఉచిత నిర్బంధ సమాన విద్యను అందించవలసిన కర్తవ్యాన్ని ప్రభుత్వమే కొనసాగించాలి. దీనికి అవరోధంగా ఉన్నటువంటి వివిధ యాజమాన్యాల్లోని పాఠశాలల్ని వెంటనే ప్రభుత్వ యాజమాన్యలోకి ఒకే గొడుకు కిందికి తీసుకురావడం మొట్టమొదటగా తెలంగాణ పునఃనిర్మాణంలో చేయవలసిన మొట్ట మొదటి పని. కేరళలోలాగ మొత్తం విద్యారంగం ప్రభుత్వమే తన బాధ్యతగా కొనసాగించాలి.

తెలంగాణలో కూడా ప్రైవేటు, కార్పొరేట్ విద్య కొనసాగితే దాని పర్యవసనాలు ఇంతకన్నా భిన్నంగా ఉండవు. ఇవ్వాళ ఇంటర్ విద్యారంగాన్ని మొత్తంగా నారాయణ, శ్రీచైతన్యల ఆధిపత్యం, సామాంధ్ర ప్రభుత్వ అండదండలతో పీఆర్వో లుగా చెలామణి అవుతున్న వారు ఎన్నికలప్పుడు ఆయా పార్టీల ఏజెంట్లుగాకాలేజీ అడ్మిషన్స్ అప్పుడు తెలంగాణ ప్రజల రక్తమాంసాలను జలగల్లా పీల్చే కార్పొరేట్ జలగలై విద్యావ్యవస్థను,ప్రభుత్వ విద్యారంగాన్ని భూస్థాపితం చేస్తున్నవి. ఈ పరిణామాలు రేపటి తెలంగాణాలో కొనసాగకుండా కనీసం నియంత్రించగల ప్రభుత్వం కావాలి. ఇవేవీ ఇప్పటికిప్పుడు ఈ ప్రభుత్వాలవల్ల తెలంగాణ వచ్చినంత మాత్రాన సాధ్యంకావని గుర్తిస్తూనే, ఏ ప్రభుత్వమైనా వీటిని గుర్తించి వత్తిడిని విద్యార్థి, ఉపాధ్యాయ ఉద్యమం కొనసాగించవలసి ఉంది. భారత రాజ్యాంగం ఇవ్వాల్టి విద్యాహక్కు చట్టం ప్రజాస్వామ్య సమాజంలో ప్రజలందరికి ఉచితంగా విద్యా, వైద్యం అందించడం కనీస బాధ్యతగా గుర్తించాలి. అందుకోసం యుద్ధ ప్రాతిపదికన తెలంగాణ తన విధానాలను రూపొందించుకోవాలి. ఆ నేపథ్యం నుండి సుదీర్ఘ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పూర్వరంగంలో ప్రస్తుతం ఉన్నటువంటి విద్యా వ్యవస్థను కాపాడుకోవడానికి కనీసంగా అమలు చేయవలసిన కర్తవ్యాలను గూర్చి ఆలోచించవలసి ఉంది.

వెనువెంటనే కనీస వసతులైన మంచినీళ్ళు, ఆడపిల్లకు టాయిలెట్స్, మధ్యాహ్న భోజనం, నరక కూపాలుగా మారిన హాస్టల్ సౌకర్యాల మెరుగుదలతోపాటు బడికి వెళ్లాల్సిన పిల్లలు బతుకుదెరువు కోసం పత్తిచేల నుండి పటాకుల తయారీ వరకు వలసల్తో బొంబాయి, దుబాయి, మస్కట్ తదితర ప్రాంతాలకు వెళ్ళడాన్ని నియంత్రించాలి. ప్రతి విద్యార్థికి చదువుకోవడానికి కావలసిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వమే కల్పించాలి. ఖాళీ పోస్టులన్ని భర్తీ చేయడంతోపాటు పర్యవేక్షణను పెంచాలి. తెలంగాణపోరాట సందర్భంలో ఉపాధ్యాయ సంఘాలు, నేతలు అవసరమైతే తెలంగాణాలో మరో గంట అదనంగా పని చేస్తామన్న హామీతోపాటు మరింత నిబద్ధతతో పనిచేయాలి. ప్రతి పాఠశాలలో పీడీ పోస్టులను, భాషాపండితుల పోస్టు లను అప్గ్రేడ్ చేయడం, శారీరక, మానసిక అభివృద్ధికి కృషిచేయాలి. ప్రతీ రోజు ఆటలు, పాఠశాల స్థాయిలో కనీసం ఒక పీరియడ్ ప్రతి తరగతికి జరిగేలా చూడాలి.



- ప్రభాకర్ కస్తూరి
కన్వీనర్, తెలంగాణ టీచర్స్ ఫోరమ్
9440970454

### సామాజిక సమానత్వంకోసం పోరాడిన

# ఆదర్శనేత బాబూ జగ్జీవన్ రామ్

**నేడు ఆయన జయంతి**

భారత మాజీ ఉప ప్రధాని, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత, దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబూ జగ్జీవన్ రామ్. బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. ఏప్రిల్ 5వ తేదీ ఆయన జయంతి. ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతిదేవి. బీహార్‌లోని షాహాబాద్ (ఇప్పుడు భోజ్‌పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించారు. ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జగ్జీవన్ రామ్ అర్రా టౌన్ స్కూల్ నుండి మెట్రిక్యులేషన్ మొదటి విభాగంలో ఉత్తీర్ణుడయ్యాడు.

కుల ఆధారిత వివక్షను ఎదుర్కొంటున్నప్పటికీ, జగ్జీవన్ రామ్ బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్ సైన్స్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి, తరువాత కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు.19361986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు. అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన జగ్జీవన్ రామ్ 1971 భారతపాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనే వారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల్ భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు.

అలాగే.. 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు. బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్టయ్యారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా.. 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు.

దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు. అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్(ఇందిరా) పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. 1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకుపైగా చట్ట సభ సభ్యుడిగా కొనసాగడం ప్రపంచ రికార్డు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా



ఉన్నారు.

దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సృష్టించారు. ఆయన కుమార్తె మీరా కుమార్ 2009 మరియు 2014 మధ్య లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారు. 1928లో మజ్దూర్ ర్యాలీలో జగ్జీవన్ రామ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టిలో పడ్డారు. దళిత హక్కుల కోసమే కాదు.. మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనే వారు. తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే వారు. 1934లో భారీ భూకంపానికి బీహార్ అతలాకుతలమైతే సామాజికంగా సేవలందించి ఆర్తులను ఆదుకున్నారు.

జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. అజాతశత్రువుగా భారత రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన జగ్జీవన్‌రామ్ తన 78వ ఏట కన్నుమూశారు. బాబూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ.. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది.

- ఏలె మహేశ్ నేత
వీ3 న్యూస్ కరస్పాండెంట్

## శ్రీరామ నవమి ఉత్సవాలకు ముస్తాబైన రామాలయం



**విశ్వంభర, చింతపల్లి:** చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ లో శ్రీరామనవమి వేడుకలకు రామాలయం ముస్తాబు అవుతున్నట్లు చైర్మన్ సిద్ధగోని కృష్ణ గౌడ్ తెలిపారు. నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల వారి మందిరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ నెల 06న శ్రీ సీతారాములు వారి కళ్యాణం జరుగనుంది. 07న రాముల వారి ఊరేగింపు పురవీధులలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. రామాలయాన్ని రంగురంగుల పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో దొంతగొని గణేష్, కొప్పుల కిరణ్, దొంతగోని చిన్న యాదయ్య గౌడ్, ఉకోండి యాదగిరి, కాసు ప్రేమానందాచారి, గణేష్, నరేష్, మహేష్, శివ గౌడ్, తదితరులు ఉన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసి బీజేపీ కార్యకర్తలను రెచ్చగొట్టవద్దు




**విశ్వంభర, రామన్నపేట**: బుధవారం ఢిల్లీలో బీసీ పోరుగర్జన సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల గురించి మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని గద్దె దిగిపోవాలని, అదేవిధంగా గ్రామాలలో ఉన్న బీజేపీ పార్టీ దిమ్మలను కులగోడతామని మాట్లాడడం జరిగింది. ఇలాంటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని, బీసీలపై ప్రేమ ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గంలో 42% బీసీలకు మంత్రి పదవులు ఇవ్వండని, ఉద్యోగాలలో బీసీలకు 42% అమలు చేయండని, బీసీలపై ప్రేమ ఉంటే బీసీలకు బడ్జెట్లో 42% నిధులు ఎందుకు మంజూరు చేయలేదని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీసీలకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని, భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తుంది. కానీ ఏది చేయని కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీ గురించి, దేశ ప్రధానమంత్రి గురించి అనుచితంగా మాట్లాడి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దని బీజేపీ యాదాద్రి జిల్లా కౌన్సిల్ మెంబర్, యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలానికి చెందిన పల్లపు దుర్గయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు బోనగిరి వెంకటేశం, 25వ భూత్ అధ్యక్షుడు గండికోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**విశ్వంభర, చింతపల్లి:** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ మరియు కళ్యాణ లక్ష్మి పథకం కింద వచ్చిన 78 లక్షల రూపాయల చెక్కులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు పదేండ్లు లక్షల కోట్లు అప్పులు చేసి ఇష్టారాజ్యంగా రాష్ట్రాన్ని దోపిడీ చేసుకొని ఎవరికి ఎలాంటి బిల్లులు చెల్లించకుండా పెండిగ్ లో పెట్టి పోతే పదేండ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడ్తూ రాష్ట్రాని ప్రగతి పథంలో నడిపిస్తూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికలతో 2025 -26 బడ్జెట్ రూపొందించి ప్రజా పాలన సాగిస్తున్నాం అని అన్నారు. గ్రామంలోని ఆడబిడ్డల భద్రత, శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా వారికి నిత్యావసర వస్తువుల సరఫరా చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇండ్లకు అర్హత పొందిన పేద కుటుంబాలకు గృహాల కల్పనలో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## ఐలా అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**విశ్వంభర, సంగారెడ్డి:** పటాన్ చేరు పారిశ్రామిక వాడ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు ఐలా నూతన కార్యవర్గం కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చేరు నియోజకవర్గంలో పరిశ్రమల యజమాన్యాలకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు యాజమాన్యాలు మరింత ముందుకు రావాలని కోరారు. స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుటుంబ రావు, జగన్, సురేందర్ రెడ్డి, మురళి, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, తిరుమల రావు, శంకర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

- సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే డా. మురళీ నాయక్



**విశ్వంభర, మహబూబాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను పురస్కరించుకుని మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 28 వ వార్డు హన్మంతుని గడ్డలో ఈ పథకాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడింది. మీ అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తాము. అలాగే, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి హక్కు ఉన్న సహాయం అందేలా అధికారులను కఠినంగా వ్యవహరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,పట్టణ పార్టీ నాయకులు, లబ్దిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**విశ్వంభర, కేసముద్రం:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో శ్రీ చైతన్య హై స్కూల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ డే లో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఐన్ టిఎస్ యు పోటీ పరీక్షలో జాతీయ స్థాయిలో ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చిన్నారికి లాప్ టాప్ ను, విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐ.ఎన్.టి.ఎస్.యు పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం చాలా సంతోషకరం ఇలాగే మరెన్నో పోటీ పరీక్షలో మంచి ఫలితాలు సాధించి స్కూల్ పేరు తో పాటు, తల్లి తండ్రుల పేరు ప్రఖ్యాతలు చాటి చెప్పాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పిసిసి సభ్యులు దశ్రు నాయక్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్, ఎండీ అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, ప్రిన్సిపాల్ కోలా రామదాస్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో సృజనాత్మకత వూహ శక్తిని ప్రోత్సహించాలి

### రసమయి నిర్వహణ లో బాలలకు ఉగాది పురస్కారాల ప్రదానం



**విశ్వంభర, హైదరాబాదు:** శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి నిర్వహణ లో సృజనాత్మక కళల్లో ప్రతిభావంతులు ఇన బాలలకు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదాయపు పన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ ఎం. నరసింహప్ప మాట్లాడుతూ పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న పెద్దలకు ఉగాది పురస్కారాలు ప్రభుత్వాలు లేదా సాంస్కృతిక సంస్థలు బహుకరించటం సహజమని కానీ పిల్లల్లో ప్రతిభను గుర్తించి వారిని సత్కరించటం విశేషమన్నారు. వారు భవిష్యత్తులో మరింత కృషి దీక్ష తో ఉన్నత న్యాయస్థానంకు ఎదిగేందుకు దోహద పడుతుంది అని చెప్పారు. అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం కె.రాము మాట్లాడుతూ తాను బాల భవన్ సంచాలకుడుగా ఉన్న సమయం లో సంగీతం నృత్యం కళల్లో శిక్షణ ఇప్పించి జాతీయ స్థాయిలో బాల శ్రీ అవార్డ్స్ పొందేలా కృషి చేశాను అని తెలిపారు. నేడు అలా జాతీయ స్థాయి పోటీలకు పిల్లలు పోవటం లేదని విచారం వ్యక్తం చేసారు. గత కొన్ని ఏళ్లుగా రసమయి సంస్థ ద్వారా తామే పిల్లల్లో ప్రతిభను గుర్తించి వారిని సత్కరించటం చేస్తున్నామని తెలిపారు. కవి వి డి రాజ గోపాల్ సభా ప్రారంభం చేసిన కార్యక్రమంలో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అశా లత వ్యాఖ్యానం చేసిన కార్యక్రమంలో పదిహేడు మంది బాలలకు నృత్యంలో నలుగురు, బాలలకు చిత్ర లేఖనం లో చెరో ఇద్దరికీ, సంగీతం వాయిద్య సంగీతం లో పురస్కారాలు బహుకరించారు. తొలుత పురస్కార విజేతలచే శాస్త్రీయ సంగీతం నృత్య ప్రదర్శనలు జరిగాయి.

## జెండర్ సంకెళ్ళు, అంక్షల నుండి విముక్తి పొందాలి



విశ్వంభర, హైదరాబాదు: జెండర్ సంకెళ్ల నుండి అంక్షల నుండి విముక్తి పొందాలని, తెలంగాణ ట్రాన్స్ జెండర్ వెల్ఫేర్ బోర్డు ఎర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హిజ్రా అండ్ ట్రాన్స్ జెండర్ విలేకరుల సమావేశం జరిగింది. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ ట్రాన్స్ జెండర్ హక్కుల కార్యకర్త, సోషల్ ఆక్టివిస్ట్ రచన ముద్రబోయిన మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యంత వివక్షకు లైంగిక వేధింపులకు, గురైన వర్గం ట్రాన్స్ జెండర్స్. ప్రభుత్వాలు సానుభూతి బడ్జెట్ కాదు ఆత్మగౌరవాన్ని కాపాడే బడ్జెట్ కేటాయింపులు కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత కొన్నేళ్లుగా వివక్షతో కూడి, అరకొర బడ్జెట్ మాకొద్దు అనీ అన్నారు. తెలంగాణ బడ్జెట్ లో మరి దారుణమైన వివక్ష చూపించారన్నారు. 4 లక్షల మంది హిజ్రా అండ్ ట్రాన్స్ జెండర్ లు ఉంటే కేవలం 2 కోట్లు కేటాయించి అవమానించారన్నారు. 50 కోట్లు కేటాయించాలని, హక్కుల ప్రైడ్ మార్చ్ చేస్తూ రోడ్డెక్కాల్సిందే. వెంటనే తెలంగాణ లో మహిళ శిశు సంక్షేమ శాఖ నుండి వీడదీసి ప్రత్యేకంగా ట్రాన్స్ జెండర్ హిజ్రా వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ను డైరెక్టర్స్ ను ఎర్పాటు చేసి నిధులు విధులను మంజూరు చేయాలని కోరారు. టి.పి.ఎస్.కె రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ కు కమ్యూనిటీ షెల్టర్, హెల్త్ కేర్ సెంటర్లు ఎర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ జెండర్ అరోగ్య సమస్యలు ప్రభుత్వాలే పట్టించుకోవాలని జెండర్ సమస్యలను లోతుగా అధ్యయనం చేయాలన్నారు. ఎల్.జి.బి.టి క్యూ.ఐ.ఎ సమూహాలు చేస్తున్న ఆత్మగౌరవ పోరాటాన్ని అర్థం చేసుకొని హక్కులను ఆహ్వానించాలని కోరారు. ఈ సందర్భంగా తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు 32 మందికి మాత్రమే ట్రాఫిక్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశారని అర్హత కలిగిన వారందరికీ అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ సమావేశం లో ట్రాన్స్ జెండర్స్ కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ట్రాన్స్ జెండర్ రెయిన్ బో కల్చరల్ ఫెస్ట్ 2025 ఉత్సవాలు జరుపాలని, గుర్తింపు కార్డులు ట్రాన్స్ జెండర్ పై ప్రత్యేక సర్వే చేయాలని డిమాండ్ చేశారు. తీర్మానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్క కు అందజేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ ఆక్టివిస్ట్ లిల్లీ, ఉమెన్ ఆక్టివిస్ట్ స్వేచ్చ, ఆయుషా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ముప్పై ఏళ్ల దాకా ప్రతిపక్షమే / కేటీఆర్ కు బల్మూర్ వెంకట్ కౌంటర్



**విశ్వంభర, హైదరాబాదు:** బీఆర్ఎస్ మూడున్నరేళ్ల తర్వాతేకాదు... ముప్పై ఏళ్ల దాకా ప్రతిపక్షమేనని కేటీఆర్ కు బల్మూర్ వెంకట్ కౌంటర్ ఇచ్చారు. మీరు చేసిన విధ్వంసానికి మళ్లీ ప్రజలు మిమ్మల్ని క్షమించే పరిస్థితి లేరని, కేటీఆర్ ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలోనే ఉన్నారని బల్మూర్ వెంకట్ అన్నారు. మూడున్నరేళ్ల తర్వాత భూములను గుంజుకుంటా అంటున్నడు, 15నెలల కిందటే ప్రజలు నీ అధికారం గుంజుకున్నది మరిచిపోయినవా అని ఎద్దేవ చేశారు. గతంలో బీఆర్ఎస్ ధారాదత్తం చేసిన భూములను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటదనేదే కేటీఆర్ భయం. అందుకే అసత్య ప్రచారంతో విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. కవిత, కేటీఆర్, హరీశ్ రావు పోటీ పడుతున్నరు. వాళ్ల మధ్యే అధిపత్యపోరు నడుస్తోంది. ధరణీ పేరుతో రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల భూములను మాయం చేసిన చరిత్ర మీది. హైదరాబాద్ చుట్టు విలువైన వందల ఎకరాల భూములను అమ్ముకున్న చరిత్రమీది. మల్లన్న సాగర్ లో ఊర్లకు ఊర్లనే తీసేసిన చరిత్ర మీది.కాళేశ్వరం కోసం 7వేల ఎకరాల అటవీ భూములు తీసుకున్నదది మీ ప్రభుత్వమే. రాష్ట్రంలో లక్షల ఎకరాల దేవాదాయ భూములు, అసైన్డ్ భూములను చరబట్టిన చరిత్ర మీది. ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసిన చరిత్ర బీఆర్ఎస్ పాలకులది. ప్రైవేట్ వ్యక్తుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి తెచ్చిన చరిత్ర కాంగ్రెస్ పాలకులది. ప్రైవేట్ వ్యక్తులకు వెళ్లకుండా 400 ఎకరాల భూమిని న్యాయ స్థానంలో కొట్లాడి ప్రభుత్వానికి దక్కేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని బల్మూర్ వెంకట్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఈ భూమిని ప్రైవేట్ వాళ్ల చేతుల్లోంచి వెనక్కి తీసుకొచ్చే ప్రయత్నం చేయలేదన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారంపై యువకులు, నిరుద్యోగులే వారికి సమాధానం చెప్తారని అన్నారు.

# కార్మిక వర్గ పోరాటాలే సోషలిస్టు రాజ్య స్థాపనకు మూలం

## కూనం నేని సాంబశివరావు పిలుపు

**విశ్వంభర, హైదరాబాదు:**నిత్యం దోపిడీకి, పీడనకు గురవుతున్నటువంటి కార్మిక వర్గం పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని కార్మిక వర్గ పోరాటాలే సోషలిస్టు రాజ్య స్థాపన సాధ్యం అవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మికుల శ్రమను దోచుకునేందుకు పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ము కాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల మార్పుకు ప్రయత్నిస్తున్నదని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పీడనకు గురి అవుతున్న కార్మికుల్ని సమీకరించి పోరాటాలను నిర్వహించటం ద్వారానే దోపిడిని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని వారు తెలియజేశారు. భారతదేశంలో కమ్యూనిస్టుల భాగస్వామ్యంతో ఉన్నటువంటి ప్రభుత్వంలో ప్రజలకు కార్మికులకు అనుకూలమైనటువంటి ఉపాధి హామీ చట్టం కానీ భవన నిర్మాణ కార్మిక చట్టం కానీ తీసుకువచ్చిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందని ప్రస్తుతం ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను విభజించి శ్రమకు విలువ ఇవ్వకుండా ప్రజల మనోభావాలను అడ్డం పెట్టుకుని శ్రమదోపిడికి పాల్పడుతున్నదని వారు పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొన్నటువంటి సమస్యలపై సమగ్రమైన పరిశీలన చేసి పరిష్కారానికి మార్గం చూపించాలని గత నాలుగు నెలల క్రితం రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గ ప్రతినిధులు అందరినీ ముఖ్యమంత్రి వద్ద కూర్చోబెట్టి మూడు గంటలు చర్చించిన ఇప్పటికీ ఏ ఒక్క సమస్య కూడా పరిష్కార మార్గం చూపలేదని ఈ ప్రభుత్వం పైన కూడా సమస్యలు పరిష్కారం చేయకపోతే పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకై నాలుగు లేబర్ కోడుల అమలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నట్లు వారు వివరించారు. ఈ *కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వివిస్ బోస్, ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, ఉపాధ్యక్షులు బి చంద్రయ్య, పి ప్రేమ్ పావని, కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, బి వెంకటేశం, సింగ్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన

### హాజరైన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



**విశ్వంభర, షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలం కందివనం పిట్టలగడ్డ తాండ గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మరియు ద్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ని దేవస్థాన యాజమాన్యం సాదరంగా ఆహ్వానించారు. ఆంజనేయ స్వామి దేవతా విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలతో తీర్థప్రసాదాలు సేవించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు మాజీ సర్పంచ్ లు అమృనాయక్, యాదయ్య, శివ జ్యోతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి, మాహాదేవ్ పూర్ రవిందర్ రెడ్డి, మరియు నాయకులు శంకరయ్య గౌడ్, శివ, బాబూనాయక్, లక్ష్మణ్ నాయక్, నరేష్ గౌడ్, బాల్ రాజు, అశోక్ గౌడ్, దినేష్ సాగర్, గుట్ట రాజు, రమేష్, అనుమారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు

### ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి



**విశ్వంభర, నెల్లికుదురు:** సామాజిక ఉద్యమ నేత, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదినం పురస్కరించుకుని జాతీయ మాల మహానాడు అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లికుదురు పీహెచ్సీలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సంజీవ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసే అద్దంకి దయాకర్ మరెన్నో పదవులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాంబాబు, బూరుగుల రజని కుమార్, బేత మల్ల వెంకటయ్య, బింగి వెంకన్న, గుంటూరు సతీష్, బాణాల వీరన్న, గార అనిల్, గార వెంకన్న, బింగి యాదగిరి, బేత మల్ల గణేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లను ప్రోత్సహించాలి



**విశ్వంభర, హైదరాబాదు:** ప్రభుత్వ స్కూల్ లను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సి ఉందని సికింద్రాబాద్ శాసనసభ్యుడు తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. దూద్ బావి లోని చిలకలగుడా ప్రైమరీ స్కూల్ లో రానున్న విద్యా సంవత్సరానికి ప్రవేశాల కరపత్రాలను పద్మారావు గౌడ్ శుక్రవారం సికింద్రాబాద్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ ల లో వివిధ సదుపాయాలను కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని, సికింద్రాబాద్ లో పేద విద్యార్థులకు ఉపకరించేలా జూనియర్, డిగ్రీ కాలేజీ లను సాధించుకున్నామని తెలిపారు. కొత్త భవనాల నిర్మాణానికి సైతం చురుకుగా ఏర్పాట్లు జరుపుతున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సైతం తమ స్కూల్ లలో విద్యార్థుల సంఖ్యను పెంచుకొనేందుకు, మెరుగైన ప్రమాణాలకు కృషి చేయాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## పదమూడు ఏళ్ళు అయిన అధికారంలోకి రారు

### ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్



**విశ్వంభర, హైదరాబాదు:** మూడేళ్ల తర్వాత మేమే అధికారంలోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఎద్దేవ చేశారు. మూడేళ్లు కాదు.. పదమూడు ఏళ్ళు అయిన అధికారంలోకి రారు అని జ్యోష్యం చెప్పారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అరాచకం అంత ఇంత కాదు. రాసుకుంటే రామకోటి.. చెప్పుకుంటూ పోతే రామాయణం అంత ఉంది.

రాష్ట్ర ఖజానా ను దోచుకొని దాచుకొని ఫాం హౌస్ ప్యాలెస్ లు కట్టుకున్నారని మెట్టు సాయి కుమార్ ఆరోపించారు. కేటీఆర్ అబద్ధాలను పదేపదే చెప్పి నిజాలు గా నమ్మించే దుర్మార్గమైన ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ను భారతీయ జనతా రాష్ట్ర సమితి

(బీఆర్ఎస్ ను బీజేఆర్ఎస్) గా మార్చుకోండని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకే స్క్రిప్ట్ ఫాలో అవుతున్నాయన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ లు తలకిందులు తపస్సు చేసిన తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మరన్నారు. సన్న బియ్యం పథకం అమలు చేస్తే బీజేపీ, బీఆర్ఎస్ లకు కడుపుమంట మొదలైందని.లోపాయికారీ గా కలసి పని చేయడం కాదు.. ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలసి పోటీ చేయండని సూచన చేశారు. లేదంటే బీఆర్ఎస్ నీ బీజేపీలో విలీనం చేసుకోండి అని సలహా ఇచ్చారు. ప్రభుత్వ పనితీరు తో కేటీఆర్

కళ్లలో రక్తం కారుతుందన్నారు. వేల కోట్ల భూములు కేటీఆర్ బంధువులకు కట్టబెట్టారన్నారు.మీ పదేళ్ళ దుర్మార్గాన్ని, అక్రమాలు తప్పక బయట పెడతామన్నారు.పదేళ్లు విద్యార్థి, నిరుద్యోగులను ఇబ్బందులు పెట్టి.. వారిని మరోసారి పావులుగా వాడుకుంటున్నారని తెలిపారు.

గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాసి విద్యార్థి, నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పాలని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నాడు.

## గౌతమ్ రావుకు ఎమ్మెల్సీ టికెట్ రావడం సంతోషం

### బీజేపీ నేత కేశబోయిన శ్రీధర్



**విశ్వంభర, హైదరాబాదు:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరుపున పోటీ చేసే అవకాశం గౌతమ్ రావుకు రావడం గర్వించదగ్గ విషయమని ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ హర్షం వ్యక్తం చేశాడు. అనంతరం కాచిగూడలోని శ్యామ్ బాబా మందిర్ లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేసే వారికి నిరంతరం గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. గౌతమ్ రావు ఎమ్మెల్సీగా విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్, సూర్య ప్రకాష్ సింగ్ వినోద్ యాదవ్, రమేష్ యాదవ్, నంద కిషోర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బార్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల అధికారి ప్రముఖ సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, తాజా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అందేకర్ యాదిలాల్ తో పాటు కమిటీకి నియామక పత్రాలు అందజేసి ఆమనగల్ బార్ అసోసియేషన్ బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జ్ కాటమ్ స్వరూప, కోర్టు సూపరిండెంట్ మురళీధర్ హాజరయ్యారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీలో నూతన అధ్యక్షులుగా అందేకర్ యాదిలాల్, ఉపాధ్యక్షులు ఏర్పుల రాములు, ప్రధాన కార్యదర్శి దుద్దు ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, క్రీడా సాంస్కృతి కార్యదర్శి ఏ శేఖర్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వస్కుల మల్లేష్, లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాదిలాల్ మాట్లాడుతూ ఆమనగల్ బార్ అసోసియేషన్ అభివృద్ధికి, న్యాయవాదుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, వెంకట్ గౌడ్, భాస్కర్ రెడ్డి, జమీల్, జానకి రాములు, కృష్ణయ్య, మల్లేష్ గౌడ్, న్యాయవాదులు గణేష్ గౌడ్, సంతోష్, మల్లేష్, దేవేందర్, శేఖర్, బిక్య నాయక్, సర్దార్ నాయక్, మురళీకృష్ణ, శ్రీనివాస్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## శ్రీరామ నవమి శోభాయాత్రకు తరలిరండి



**విశ్వంభర, హైదరాబాదు:** ఏప్రిల్ 6 న జరిగే శ్రీరామ నవమి శోభయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలని అంబర్ పేట అసెంబ్లీ శ్రీరామ నవమి ఉత్సవ సమితి కన్వీనర్ డా. ఎన్. గౌతమ్ రావు అన్నాడు. కాచిగూడ వీరన్న గుట్టలోని శ్యాం బాబా మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం జరగనున్న శ్రీరామ నవమి శోభాయాత్ర హిందూ బంధువులంతా శోభాయాత్రలో పాల్గొనాలని ఇదే ఆహ్వానం అని పిలుపునిచ్చాడు. హిందూ ధర్మం కోసం హిందువులంతా ఏకమై భవిష్యత్ తరాలకు హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా జరగనున్న ర్యాలీకి తరలిరావాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో నరేంద్ర, రమేష్ యాదవ్, సూర్య ప్రకాష్ సింగ్, నంద కిషోర్, లక్ష్మణ్, ప్రవీణ్, అజయ్, నాగభూషణం చారి, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**విశ్వంభర, ఆమనగల్లు:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశం అంతా హర్షించే విధంగా పార్లమెంటులో వక్ఫ్ బోర్డు బిల్లుని ఆమోదం తెలిపినందున బిజెపి అమంగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎర్రవోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, కో కన్వీనర్ గోరేటి నరసింహ, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ యాదమ్మ శ్రీశైలం యాదవ్, కౌన్సిల్ సభ్యులు చెక్కల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు, మాజీ కోఆప్షన్స్ సభ్యులు ఎండి పాషా, ఒగ్గు ప్రభాకర్, వరికుప్పల శ్రీను, ఎర్రవోలు మహేష్, వి శ్రీనివాస్, గండికోట జంగయ్య, బూతు అధ్యక్షులు ఎం శ్రీశైలం యాదవ్, పోలేపల్లి శ్రీశైలం, మహేష్ గౌడు, చాకలి బుచ్చయ్య, జంగారెడ్డిపల్లి పారేశ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న 219 కోట్ల ట్రైకార్ రుణాలివ్వాలి

### ఏప్రిల్ 7న ఛలో గిరిజన సంక్షేమ భవన్



**విశ్వంభర, హైదరాబాదు:** ట్రైకార్ లో 2019-21 సంవత్సరాల్లో శాంక్షన్ అయి చెక్కులు సిద్ధంచేసి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడని లబ్ధిదారులు ఏప్రిల్ 7 న హైదరాబాదులోని గిరిజన సంక్షేమ భవన్ ముందు జరిగే నిరసన కార్యక్రమానికి లబ్ధిదారులు తరలిరావాలని గిరిజన సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్ లు విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం వలన ట్రై కార్ సంస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందనే అనుమానాలు కలుగుతున్నా యన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-2021 సంవత్సరాల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులను స్వీకరించి అందులోనుండి 30 వేల మందికి రుణాలను మంజూరు చేస్తూ లబ్దిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్దిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. 30 వేల మంది గిరిజన యువతీ యువకులకు రుణాలను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయకుండా రద్దు చేయాలనే కుట్రలు చేస్తోందని ఆరోపించాయి. ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం లబ్దిదారుల్లో తీవ్ర ఆందోళన కలుగుతోందని అన్నారు. వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు కొత్తగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి వెళితే ఇప్పటికే రుణాలు తీసుకున్నట్టు చూపిస్తూ ఆన్ లైన్ దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని ఆరోపించారు. దీనితో వేలాది మంది గిరిజన యువత రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పతకాన్ని ప్రారంభించింది. గత 50 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ట్రైకార్ సమస్త ద్వారా గిరిజన యువతి యువకులకు రుణాలు మంజూరు చేస్తున్నారని అటువంటి ట్రైకార్ సంస్థను నిర్వీర్యం చేయడానికే రాజీవ్ యువ వికాసం పథకంలో విలీనం చేసిందని ఆరోపించారు. ట్రై కార్ సంస్థలో యూనిట్ కాస్ట్ 50 వెలనుంది 10 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా రాజీవ్ యువ వికాసం లో నాలుగు లక్షల వరకే రుణ సౌకర్యాలు కల్పించడం అన్యాయమన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి కొరకే దరఖాస్తుల గడువును కూడా తక్కువ సమయం ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రై కార్ సంస్థలో పెండింగ్ లో ఉన్న 219 కోట్ల రుణాలను తక్షణం విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకపోతే ఏప్రిల్ 7 వ తేదీన చలో గిరిజన సంక్షేమ భవన్ ముందు శాంతియుతంగా నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రైకార్ లబ్ధిదారులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమ తవ్వకాలు.. అడ్డుకుంటే దాడులు

- వరుస కథనాలతో ఇసుక, మొరం మాఫియా, పై ప్రత్యేక నిఘా,
- కదిలిన జిల్లా యంత్రాంగం
- విశ్వంభర వరుస కథనాలకు స్పందించిన అధికారులు
- ఎమ్మెల్యే పేరు చెప్పి మొరం దందా?!
- పిఏ పై పలు ఆరోపణలు, పోలీసులపై దాడిచేసిన మరో మాఫియా



**విశ్వంభర, నిజామాబాద్/డిచల్లి:** మొరం, ఇసుక అక్రమ రవాణాదారులు చెలరేగిపోతున్నారు. గోరంత అనుమతులు తీసుకొని కొండంత మొరం తవ్వకాలు సాగిస్తున్నారు.ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులకు సైతం వెనుకాడడం లేదు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల పేరు చెప్పుకుంటూ అధికారులపై ఒత్తిడి తెచ్చి మొరం, ఇసుక రవాణా అనుమతులు తీసుకుంటున్నారు. మొదట రోజుకు 5 నుంచి 10 టిప్పులు రవాణా చేసేందుకు డీడీలు చెల్లించి వే బిల్లులు తీసుకుంటారు. ఆ తర్వాత రోజంతా 40 నుంచి 50 ట్రిప్పులు మొరం తరలిస్తున్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకొని డిచ్పల్లి మండలంలోని నలుగురు వ్యాపారులు రెవెన్యూ అధికారుల నుంచి మొరం తరలింపు కోసం అనుమతులు తీసుకున్నారు. వీరిలో ఇద్దరు రోజుకు 9 టిప్పర్ల ద్వారా 18 ట్రిప్పులు, మరో ఇద్దరు 4 టిప్పర్ల ద్వారా 8 ట్రిప్పులు మొరం రవాణాకు అనుమతి పొందారు. అయితే అనుమతికి మించి మొరం రవాణా చేపడుతున్నారు. వే బిల్లులను తనిఖీ చేసే వారు లేకపోవడంతో ఒకే బిల్లుపై కనీసం 10 ట్రిప్పులు సరఫరా చేస్తుంటారు. కొద్ది రోజులుగా పగటి పూటే కాకుండా రాత్రిళ్లు కూడా మొరం అక్రమ రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో మొరం మాఫియా ఇసుక మాఫియా చెలరేగటంతో హద్దు అదుపు లేకుండా పోయింది.

### అజ్ఞాత వ్యక్తి ఎవరు?

విశ్వంభర నిత్యం వరుస కథనాలతో ప్రజల ముందుకు తీసుకురావడంతో మొరం మాఫియా అధికారులు ఉక్కు పాదం మోపారు. అధికారులని బెదిరిస్తున్న వైనం.అడ్డుకుంటే బెదిరింపులుఇటీవల డిచ్పల్లి ఖిల్లా గ్రామానికి చెందిన రైతులు మొరం టిప్పర్ల రాకపోకలతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని టిప్పర్లను అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో మొరం తవ్వకాలు జరుగుతున్న స్థల యజమాని టిప్పర్లను అడ్డుకుంటే వాటిని మీపైకి ఎక్కించాల్సి ఉంటుందని బెదిరించాడంటూ వీడీసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయం మరువక ముందే రెండు రోజుల క్రితం మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో అర్ధరాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ సిబ్బంది మొరం తరలిస్తున్న టిప్పరును ఆపి వేబిల్లు అడిగారు. దీంతో టిప్పర్ డ్రైవర్ అదే గ్రామానికి చెందిన యజమానికి ఫోన్ చేయడంతో అక్కడికి చేరుకున్న యజమానికి పోలీసులతో గొడవ పడడమే కాకుండా దాడి చేశాడు. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన పోలీసులు, వారి ఆదేశాలతో మొరం టిప్పర్లను పోలీస్ స్టేషన్ తరలించారు.

### పోలీసులపై దాడికి పాల్పడిన నరేష్

అలియాస్ బాబీపై బీఎన్ఎస్ 303 క్లాజ్ 2, 132, 121 క్లాజ్ 1, 351 క్లాజ్ 2, 3 ఆఫ్ పీడీ పీపీ యాక్ట్, సెక్షన్ 21 క్లాజ్ 1, ఎంఎం డీఆర్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. టిప్పర్ డ్రైవర్ నరేష్ పై కూడా కేసు నమోదు చేసినట్లు డిచ్పల్లి ఎస్ఐ ఎండీషరీఫ్ తెలిపారు. టిప్పర్ యజమాని నరేష్ అలియాస్ బాబీని బుధవారం రాత్రి రిమాండ్కు తరలించినట్లు డిచ్పల్లి సీఐ కే మల్లేశ్, ఎస్ఐ -2 సత్యం

తెలిపారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం, వారిపై దాడి చేయడం, ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం, చోరీ చేయడం నేరమని పేర్కొన్నారు.

## అధికారులు క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో పని చేయాలి

- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అభివృద్ధి చేపట్టాలి
- విద్య, వైద్యం అంతర్గత రోడ్ల అభివృద్ధి వేగంగా చేపట్టాలి
- జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్



**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్జాటోత్ హుస్సేన్ నాయక్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షేత్ర స్థాయిలో అధికారులు అంకితభావంతో పనిచేసి గిరిజన, పేద బడుగు, బలహీన వర్గాల వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు. ఐటీడీఏ ఏటూరు నాగారం పరిధిలో మహబూబాబాద్ జిల్లా ప్రాంతం భాగస్వామ్యం ఉన్నందున గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రాజెక్టు డైరెక్టర్ పూర్తి సహకారం అందించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాలలో అంతర్గత అభివృద్ధి పనులు, పెండింగ్ లను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మపేట గ్రామంలో 30 మంది గిరిజనుల భూసమస్య వెంటనే పరిష్కరించాలన్నారు.జిల్లాలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.దంతాలపల్లి గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యను అధికారులు పరిచింలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లికుదురు మండలంలో వరదలు, భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కట్టలు తెగిపోయాయని, వాటి మరమ్మత్తులు నిర్మాణాలకు ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని వెంటనే పరిశీలించి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఫారెస్ట్, భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్పీ తిరుపతిరావు, తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, దేశి రామ్ శ్రీనివాస్, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, మరియన్న, వేముల సురేష్, ప్రేమ్ కుమార్, ఏ రవీందర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు

**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన కద్దాల లక్ష్మయ్య గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి 3వేల రూపాయలు, శతాబ్ది టౌన్ షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి 4వేల రూపాయలు అందజేశారు. వారు మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మొత్తం ఏడు వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో తుడుం భాస్కర్, ఎల్లయ్య, ముదిగొండ రవి, ముదిగొండ శ్రీశైలం, పరుశరాములు, ముదిగొండ లక్ష్మయ్య, కద్దాల రామస్వామి, బోయిన్పల్లి కుమార్, తుడుం మైసయ్య, అశోక్, ముదిగొండ రమేష్, కొత్తూరు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరు మారేది ఎన్నడు?

### విధులకు హజరు కాకుండానే యాప్ ద్వారా హజరు



**విశ్వంభర, జూలూరుపాడు:** విధులకు హాజరవకుండానే యాప్ ద్వారా ఆయాకు హాజరు వేయడాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడి 2 సెంటర్ వద్ద జూలూరుపాడు మహిళలు ఆందోళన నిర్వహించారు. జూలూరుపాడు కోయ కాలనీకి చెందిన మహిళలు అంగన్వాడి కేంద్రం ఎదుట ధర్నా చేపట్టారు. ఇటీవల వెంగన్నపాలెం అంగన్వాడి 2 సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మిని అక్రమంగా జూలూరుపాడు అంగన్వాడీ కేంద్రం 4 బదిలీ చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ బదిలీ విషయంపై గత వారం క్రితం గ్రామ మహిళలు జూలూరుపాడు అంగన్వాడి సెంటర్ 3 వద్ద నిరసన చేపట్టిన విషయం విధితమే. బదిలీ వ్యవహారం పై సమగ్ర విచారణ జరుపుతామని సిడిపిఓ సలోమి హామీ మేరకు మహిళలు ఆందోళన విరమించారు. ఆ వివాదం పరిష్కారం జరగకముందే అంగన్వాడి 4 సెంటర్లో వరలక్ష్మి విధులు నిర్వహిస్తున్నట్లు హాజరు ఎలా వేస్తారని మహిళలు ప్రశ్నించారు. అంగన్వాడీ సెంటర్ 4 కు ఇంచార్జ్ టీచరుగా విధులు నిర్వహిస్తున్న నీలిమ ను మహిళలు నిలదీశారు. ఈ విషయంపై సిడిపిఓ సలోమిని వివరణ కోరగా ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



**విశ్వంభర, మహబూబాబాద్:** కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం విస్తృత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మైక్రో యాక్షన్ ప్లాన్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సూపర్వైజర్స్, స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని 100% పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందించాలని, సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు టీకాలపై అవగాహన కల్పించాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పుట్టిన దగ్గర నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ అంగన్వాడి సెంటర్లో ఉన్న పిల్లలకి ఈనెల ఏడవ తేదీ నుండి కంటి పరీక్షలు చేయబడునని దీనిని ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ మురారి టీకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్స్ శారదా, గీత సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## శిఖర ప్రతిష్టకు ప్రముఖులకు ఆహ్వానం



**విశ్వంభర, కడ్తాల్:** శ్రీ అభయాంజనేయ స్వామిని పూజిస్తే సకల భాగ్యాలు కలుగుతాయని నమ్మకంతో కడ్తాల మండల కేంద్రంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 6న ఆదివారం శిఖర ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ బాణావత్ సేవ్య నాయక్, గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మోత్య నాయక్ హైదరాబాద్ లోని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా లకు శిఖర ప్రతిష్ట శుభ ఆహ్వాన పత్రిక ను అందజేసినట్లు వారు తెలిపారు. ఆదివారం ఉదయం గణపతి పూజ స్వామి వారికి అభిషేకం, సింధూర పూజ అలంకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా హనుమాన్ నవగ్రహ హోమం యంత్ర ప్రతిష్ట పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి ప్రముఖులు మరియు భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సక్రు నాయక్, హరి, ముఖేష్, రాకేష్, గోపి, శ్రీకాంత్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఎమ్మెల్యేకు కసిరెడ్డి పరామర్శ

**విశ్వంభర, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ ఇటీవల గుండె ఆపరేషన్ జరిగి ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే వంశీకృష్ణ ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితితుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

## సన్న బియ్యం ప్రారంభించిన వెంకట్ రాములు



**విశ్వంభర, పరిగి:** పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్ గ్రామంలో పౌరసరఫరా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఈ చరిత్రత్మక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాణిక్యం, గ్రామ పెద్దలు పెంటారెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస్, నాభి, వెంకటయ్య, రామ్ చరణ్, జైపాల్ రెడ్డి, మహిపాల్, శ్రీను, డీలర్ మురళీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించిన వంశీకృష్ణ, బాబన్న



**విశ్వంభర, కేశంపేట రూరల్:** యువత క్రీడల కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగం ధన గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అందె బాబన్న మాట్లాడుతూ, యువత క్రీడల కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని క్రీడలు మానసిక ఉల్లాసం మరియు దేహదారుడ్యానికి మంచి ఉపయోగకరంగా ఉంటాయని యువత వల్లే దేశం ముందు వరసలో ఉంటుందని కులమతాల బేదం లేకుండా అందరూ కలిసి ఉండడానికి

క్రీడలు ఒక మంచి అవకాశమని అన్నారు. అందరికీ ముందస్తుగా శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో రొల్లు రఘురాం గౌడ్, కంచుకోట నరసింహ, మున్నూరు యుగేందర్, రొయ్యల శేఖర్, కమలేకర్ వెంకటేశ్వర్ జి, తంగెళ్ల పల్లి శివ చారి, బూత్ అద్యక్షులు లాలమోని యాదగిరి, మొగిలి అశోక్ తదితరులు పాల్గొనటం జరిగింది.

## ఏసీబీ వలలో గుమ్మడిదల ఇరిగేషన్ ఏఈ



**విశ్వంభర, సంగారెడ్డి:** పటాన్ చెరు పట్టణంలో ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏసిబి దాడులు నిర్వహించింది. గుమ్మడిదల ఇరిగేషన్ ఏఈ రవి కిషోర్ లక్ష రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ సిటీ రేంజ్ 2 డిఎస్ పి శ్రీధర్ పట్టుకున్నారు. గుమ్మడిదల మండలంలో నాల ఎన్ఓసి క్లియరెన్స్ గురించి 10 లక్షల రూపాయలు గుమ్మడిదల ఇరిగేషన్ ఏఈ డిమాండ్ చేశారు. దానికి 7 లక్షల రూపాయలకు ఏ ఈ రవి కిషోర్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. దాంతో గత నెల 28వ తేదీ నుంచి రోజు ఫోన్ చేస్తుండడంతో హైదరాబాద్ ఏసీబీ కార్యాలయంలో బాధితుడు ఆశ్రయించాడు. ఒప్పందం లో బాగంగా శుక్రవారం ఉదయం పటాన్చెరు నీటిపారుదల కార్యాలయం లో మొదటగా లక్ష రూపాయలు ఏఈ రవి కిషోర్ కార్ డాష్ బోర్డులో డబ్బులు పెడుతుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మొత్తం డబ్బులు ఏ ఈ తో పాటు ఇంకా పై అధికారులు ఏమైనా ప్రమేయం ఉందా ఒక్కడే డిమాండ్ చేశాడా అనే కోణంలో విచారణలో తేలాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. లక్షరూపాయలు స్వాధీనం చేసుకుని ఏఈ రవి కిశోర్ ను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తామని మీడియాకు ఏసీబీ అధికారి డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా



**విశ్వంభర, పరిగి:** పరిగి పట్టణం 4వ వార్డుకు చెందిన వెంకటరమణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు. ఆర్ధిక ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఆ విషయాన్ని ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే చికిత్స నిమిత్తం 3,00,000 రూపాయల ఎల్.ఓ.సి మంజూరు చేయించారు. కాంగ్రెస్ పార్టీ 3వార్డ్ ఇంచార్జి రామకృష్ణ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు జగన్, ఆమెకు చికిత్స నిమిత్తం మూడు లక్షల ఎల్ఓసిని అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు పని చేయాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** సికిల్ సెల్ అనీమియాను సమాజం నుండి పాలద్రోలుటకు క్షేత్ర స్థాయిలో పని చేసే ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో సికిల్సెల్ అనీమియా వ్యాధి పైన ఇప్పటి వరకు 1,56,925 మంది గిరిజనులకు స్క్రీనింగ్ నిర్వహించి అందులో 12 మందికి ఈ వ్యాధి నిర్ధారణ జరిగిందని ఈ వ్యాధికి సరిగా చికిత్స తీసుకొంటే వచ్చే తరానికి ఈ వ్యాధి రాకుండా కాపాడవచ్చని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ సికిల్ సెల్ అనేది ఒక వంశానుగత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీర మంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును సరఫరా చేస్తుంటాయన్నారు. కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్రరక్త కణాలు కొడవలి ఆకారంలో మార్పు చెందుతాయని, ఈ సికిల్సెల్ ఉన్న వారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను, ఒకటి మాములుగాను, ఉన్నట్లైతే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు వీళ్లకి మాములుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతులిద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లైతే వారికి పుట్టే పిల్లలకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణ వేణి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, స్థానిక తహసీల్దార్ భగవాన్ రెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, డాక్టర్ మౌనిక, డిప్యూటీ మాస్ మీడియా కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, పి డి యం లు, వైద్యాధికారులు, సూపర్వైజర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పై వర్షపు నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### జీహెచ్ఎంసీ అధికారులకు సూచించిన కార్పొరేటర్ పావని



**విశ్వంభర, హైదరాబాదు:** నగరంలో గురువారం కురిసిన భారీ వర్షాలకు గాంధీనగర్ డివిజన్ లోని పలు చోట్ల వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారన్న ఫిర్యాదు మేరకు శుక్రవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ జీహెచ్ఎంసీ సిబ్బంది తో వర్షపు నీరు నిలవకుండా వుండేందుకు చర్యలు చేపట్టారు. ఆర్ టీ సి క్రోస్ రోడ్స్ లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం వీధి, జవహర్ నగర్ స్కూల్ మెయిన్ రోడ్డు వద్ద వర్షపు నీరు నిలవకుండా వుండేందుకు పనులు జరిపించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కూడా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, వరదనీటి ముంపు సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, ఆనంద్ రావు, సాయి తరుణ్, స్థానికులు నర్సింగ్ రావు, వున్న సత్యనారాయణ, బాబ్జీ, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్గో ద్వారా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

- **ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలి**
- **మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్**



**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాచలంలో ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం జరుగుతుండగా, ఈ కార్యక్రమానికి వెళ్లలేని భక్తుల కోసం స్వామివారి కల్యాణ తలంబ్రాలను టిజీఎస్ ఆర్టిసి కార్గో సేవల ద్వారా బుక్ చేసుకుని, వాటిని పొందవచ్చని కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ తెలిపారు. శుక్రవారం కేసముద్రం స్టేషన్ లో స్వామివారి కల్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాటోత్ సుజాత హరీష్ నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ లోని కార్గో కార్యాలయంలో ముందస్తుగా భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం రూ.151 చెల్లించి (ఫోన్ ద్వారా కూడా) బుక్ చేసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీలోని, మండల కేంద్రంలోని ప్రజలందరూ ఆ సీతారాముల కరుణాకటాక్షాలు పొందాలని ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాటోత్ సుజాత హరీష్ నాయక్ తో పాటు ఓలం వీరభద్ర రావు, భూక్య నరేష్, ఎం వెంకటేశ్వర్లు, అంగోత్ శివలాల్, ధారావత్ అర్జున్, జన్ను శ్రీనివాస్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సింగారపు తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాల కోసం కేసముద్రం కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రి సింగారపు సెల్ నెం: 9154298768, కార్గో ఆఫీస్ కేసముద్రం సెల్ నెంబర్: 91214 44477 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ



**విశ్వంభర, డిండి:** డిండి మండల పరిధిలో దేవత్ పల్లి తండా గ్రామపంచాయతీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం కార్యక్రమంను దేవరకొండ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రధాత, నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నేడు డిండి మండలం గోనబోయినపల్లి, దేవత్ పల్లి తండా గ్రామ పంచాయతీ లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మి విచ్చేసి లబ్ధి దారులకు సన్నబియం అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం పేదలకు వరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో డీలర్ గోపాల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ఓపెన్, గ్రాడ్యుయేషన్ డే




**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ అండ్ కిడ్స్ కింగడమ్ స్కూల్ లో ఓపెన్ మరియు గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్ ను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్, ప్రిన్సిపల్ పురం ప్రీతి రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 300 ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆనందింప చేస్తాయని వారికీ ఒక మధురానుభృతిని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ



**విశ్వంభర, వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, ఆరూరు గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చౌక ధరల దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, అరూరు పాల సొసైటీ చైర్మన్ రెబ్బస్ సత్యనారాయణ, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సిపిఐ వలిగొండ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, మాజీ సర్పంచ్ చెమ్మయ్య, గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాలశంకర్, తుమ్మల సంతోష్ కుమార్, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, సింగల్ విండో ఆవుల స్వామి, గడ్డల నరసింహ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 218 వ రోజున అన్నదానం




**విశ్వంభర, నార్కట్ పల్లి:** మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 218 వ రోజులుగా జరిగే ఈ మహాపున్య కార్యంలో నేను కూడా భాగ్యసామి గా నిలవాలి అని శుక్రవారం అంగడి 200 మంది నిరుపేదలకు బయ్య వెంకటయ్య అలివేలు వారి పేరు మీదుగా డా. గోపాల్, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమం కు దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదిమల్ల ప్రదీప్, అభి, మణి, తదితరులు పాల్గొన్నారు.

## తపాల కార్యాలయంలో అధికారుల ఆగడాలు

**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని అబిడ్స్ సార్టింగ్ తపాల కార్యాలయంలో ఉన్నత అధికారుల ఆగడాలు రోజురోజుకి మితిమీరుతున్నాయి. యూనియాన్ ల పేరుతో దందాలు నిర్వహిస్తూ తమ సభ్యత్వం తీసుకొని కిందిస్థాయి ఉద్యోగులను చక్కర్ ఇంచార్జ్ (ఉద్యోగుల హాజరు తనిఖీ అధికారి) నరేష్ మహేష్ వేధింపులకు గురి చేస్తున్నారు. ఉద్యోగులకు సెలవులు మంజూరు చేయాలంటే అయ్యగారి కోర్కెలు తీర్చాల్సిందే, తాను చెప్పిన విధంగా నడుచుకున్నవారికి అడిగినప్పుడల్లా సెలవులు ఇవ్వడం పరిపాటిగా మారింది. మహిళా ఉద్యోగులను సైతం డ్యూటీ పేరిట వేధింపులకు గురిచేస్తున్నాడనే నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఇదేంటని ప్రశ్నించిన తోటి ఉద్యోగులపై నోరుపారేసుకుంటున్నాడు. సీనియర్ ఉద్యోగులు ఎంతమంది ఉన్న తనకే తొలి ప్రాధాన్యం, ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయంటూ ఉద్యోగులను భయందోళనలకు గురిచేస్తున్నాడు. కొంత మంది ఉద్యోగులను టార్గెట్ చేస్తూ 24గంటలు పని చేయాల్సిందే అని హుకుం జారీ చేస్తున్నాడు. ఇతగాడి వేధింపులు ఇలాగే కొనసాగితే తమకు ఆత్మహత్యే శరణ్యమని ఉద్యోగులు మొరపెట్టుకుంటున్నారు.

## కళ్యాణానికి ముస్తాబైన పటాన్ చేరు రామాలయం



**విశ్వంభర,సంగారెడ్డి:** పటాన్ చేరు పట్టణ పరిధిలోగల రామ మందిరంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారామ కళ్యాణాన్ని నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఆలయాలను ముస్తాబు చేయడంతో పాటు కల్యాణ మండపాలను సిద్ధం చేశారు. శుక్రవారం సాయంత్రం 6గం"లకు మొదలైన విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనము, వాస్తు శాంతి, మృత్సంగ్రహణము అంకురారోహణము, హవనము 05 వ తేది శనివారం ఉదయం 9 గం"లకు ధ్వజపట అధివాసము, హోమము, ధ్వజారోహణ, బలిహరణము, తీర్థప్రసార గోష్టి, అన్నదానము 6వ తేదీ సాయంత్రం 6.గం"లకు విష్ణు సహస్రనామ పారాయణము, భేరిపూజ, దేవతాహ్వానము, ఏదురుకోళ్ళు హరతి, తీర్థ ప్రసాద గోష్టి ఉదయం5 గం"లకు స్వామి వారి సహస్రనామార్చన మధ్యాహ్నం 12గం"లకు స్వామి వారి కల్యాణము అభిజిత్ లగ్న సుముహూర్తమున 07వతేది శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి వారి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సాయంత్రం 7 గంలకు హనుమత్ సేవ (ఊరేగింపు) ఉదయం 8గం"లకు సుదర్శన హోమం, బలిహరణము, తీర్థప్రసాద గోష్టి, అన్నదానము. సా5గం.లకు లకుస్వామివారి రథోత్సవము, 08 వ తేదీ మంగళవారము ఉదయం 10 గం"లకు పూర్ణాహుతి, చక్రస్నానము, ధ్వజ అవరోహణము, బలిహరణము, తీర్థప్రసాద గోష్టి, అన్నదానము, సాయంత్రం 7గం"లకు ఏకాంత సేవ తో వేడుకలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

## టీఎన్జీవో స్ మెగా రక్తదాన శిబిరం

### పోస్టర్ ను ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**విశ్వంభర, బషీర్ బాగ్:** టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 11న మెగా రక్తదాన శిబిరం, 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా 11న నాంపల్లి గృహకల్ప భవన ప్రాంగణంలో మెగా రక్తదాన క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో స్ యూనియన్ సెంట్రల్, టీఎన్జీవో స్ హైదరాబాద్, టీఎన్జీవోస్ రంగారెడ్డి, టీఎన్జీవోస్ హైదరాబాద్ సిటీ రక్తదాన వాల్ పోస్టర్లను గురువారం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని ముజీబ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, హైదరాబాద్ సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, దంతశ్రీ హరీష్, ఉస్మాన్, రామకృష్ణ ఆవిష్కరించారు.

## ఎర్త్ సెంటర్ ఆధ్వర్యంలో విత్తనాల పండుగ

### ప్రారంభించిన అన్వేష్ రెడ్డి, పద్మశ్రీ రహమతి గురిమి



**విశ్వంభర: కడ్తాల్:** కడ్తాల మండలం అన్మాస్పల్లి గ్రామంలోని ది ఎర్త్ సెంటర్ లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, భారత బీజ్ స్వరాజ్ మంచ్ మరో 16 సంస్థల ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన విత్తనాల పండుగ కార్యక్రమాన్ని శుక్రవారం తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత రహమతి గురిమి, పూర్వ కమిషన్ సభ్యులు దిలీప్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి, సీజీఆర్ సంస్థ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి, సంస్థ ఫౌండర్ కోర్పోలు లక్ష్మా రెడ్డి, కన్వీనర్ దొంతి నర్సింహ్మా రెడ్డి, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, సూదిని పద్మా రెడ్డి కలిసిజ్యోతి ప్రజ్వలన చేసి స్టాళ్లను ప్రారంభించారు. ఈ విత్తనాల పండుగ మూడు రోజులపాటు జరుగుతుందని దేశంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 50 స్టాళ్లను ఏర్పాటు చేశారని వాటిలో ఆర్గానిక్ సీడ్స్, మిల్లెట్స్, స్వయంగా అభివృద్ధి చేసి స్టాళ్ళలో పరిచయం చేస్తున్నారని విత్తనాల పట్ల రైతులు అవగాహన పెంచుకొని తమ వ్యవసాయాన్ని అభివృద్ధి పరుచుకోవాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత మిషన్ ద్వారా రాష్ట్ర సగర (ఉప్పర) యువజన సంఘం అధ్యక్షుడు మార్క సురేష్ సగర నవీన దంపతుల సహకారంతో ఎదటి తిరుమలేశా సగర ఆధ్వర్యంలో ఆరెగూడెం, జనగాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సగర భగీరథ ఆత్మగౌరవభవనం ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేశ్ సగర, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు ఎదటి కృష్ణయ్య, సగర రాష్ట్ర యువజన సంఘం సభ్యులు కల్లెట్ల నాగరాజు సాగర్, ముత్యాల నాగేష్ సగర, బాకారం రాజీవ్ సగర, ఎదటి నందకుమార్ సగర, ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు జోష్న, మమత, కల్పన, ఉమశ్రీ, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు

## డయల్ యువర్ డిఎం

**విశ్వంభర, షాద్ నగర్:** శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం కలదు పట్టణ ప్రజలు మరియూ పరిసర గ్రామాల ప్రజలు తమ యొక్క సూచనలు సలహాలు ఇవ్వడానికి ఈఫోన్ నంబర్ 9063461297కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు ఇవ్వగలరని షాద్ నగర్ డిపో మేనేజర్ కోరారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

### ఎమ్మెల్యే మురళి నాయక్



**విశ్వంభర, ఇనుగుర్తి:** మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందామని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని కోమటిపల్లి లో శుక్రవారం నిర్వహించిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డా.బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని, మహాత్మా గాంధీ ఆశయాల ను భావితరాలకు అందించడానికి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్రను ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించాలన్నారు. నేడు పేదల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధాని మోదీకి పేద ల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి గా అమలు చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్, పింక్ మీడియా ఓర్వలేక సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు రావుల మల్లేశం గౌడ్, నాయకులు కె. సతీష్, కవిత, అశోక్ గౌడ్, రాము, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ చారి, జనార్ధన్, శ్యామ్, వెంకన్న, చందు, భద్రు, శివాజీ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామం లోని ఫైన్ కన్వెన్షనల్లో జడ్పిహెచ్ఎస్ కడ్తాలకు చెందిన 2001- 2002 పదోవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను కలిసి తమ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం, ఉపాధ్యాయులకు మరియు తమతోటి మిత్రులను సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. తమ తోటి మిత్రుడు కడ్తాల్ మండలంలో మాజీ వైస్ ఎంపీపీ అయినా బావండ్ల పల్లి ఆనంద్, ఉపాధ్యాయులు మరియు మిత్రులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నిరంజన్, వీరారెడ్డి, ఈశ్వరయ్య, మాధవరెడ్డి, జగత్ రెడ్డి, పాండయ్య, రామనాథం, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు, కరుణాకర్, లక్ష్మణ్, బాలకృష్ణ, బ్రహ్మ, ధర్మ, రంగ్యా, శ్రీను, వెంకటేష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నేల రాలిన మామిడికాయలు రైతులకు తీవ్ర నష్టం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వడగాలులతో కూడిన అకాల వర్షానికి పోలు వెంకట్ రెడ్డి అనే రైతుకు చెందిన మామిడి తోటలోని మామిడి కాయలు పూర్తిగా రాలిపోయి తీవ్ర నష్టం జరిగింది. దీని గురించి సంబందిత మండల ఉద్యానవన అధికారిని సంప్రదించడానికి ప్రయత్నించగా అధికారి యొక్క మొబైల్ నంబర్ కలవడం లేదు. సంబందిత అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకుని నష్టపోయిన తమకు తగు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా ఉద్యోగోన్నతి



**విశ్వంభర, సూర్యాపేట:** జిల్లాలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా ప్రమోషన్ లభించినది. వెంకన్న సీసీఎస్ పోలీస్ స్టేషన్, మల్లయ్య మద్దిరాల పోలీస్ స్టేషన్, గౌరీ శంకర్ మిర్యాలగూడ రూరల్ పీఎస్, సోమయ్య నల్గొండ సీసీఎస్, శ్రీనివాస్ రెడ్డి షి టీం నల్గొండ, శ్రీనివాస్ కోదాడ రూరల్ పీఎస్ ప్రమోషన్ పొందారు. ప్రమోషన్ పొందిన సిబ్బంది శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందికి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని, బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎఎస్పి నాగేశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

## మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ ప్రారంభోత్స వం



**విశ్వంభర, సూర్యాపేట**: సువెన్ ఫార్మా సహకారంతో 5 వ వార్డు, వస్త్రాంతండ నందు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ డిఈ సత్య రావు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో సువెన్ కంపెనీ తండావాసులకు నీటి సమస్యలు రాకుండా నూతన పైపులైన్ ఏర్పాటు చేయించడం అభినందనీయమని కొనియాడారు. నీటిని వృథా చేయకుండా సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ మంచినీరు, విద్యా ఆరోగ్యం, అభివృద్ధి విషయాల్లో మా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన అధికారి ప్రసాద్, హెచ్ఆర్ వెంకటరమణ, సైదులు, జీవన్, బానోతు కృష్ణ, తండా పెద్దలు ధరావత్ సైదా నాయక్, చక్రు నాయక్, శివరాం, సేవ్యా నాయక్, తారాసింగ్, రమేష్, అశోక్, నగేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ కే స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు







**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో ఎస్ ఎల్ కే టాలెంట్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లగిశెట్టి త్యాగరాజు, ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించాలని, విద్యార్థి దశ నుండి స్వీయ క్రమశిక్షణ ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన 19వ వార్డు మాజీ కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్ మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణ, పెద్దలను గౌరవించడం, అలవర్చుకొని మంచి నడవడితో మెలగాలని బావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ వేడుకలలో చిన్నారుల వేషాధారణ నృత్యాలు ప్రత్యేకంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ కే ఎల్ కే కాలేజీ చైర్మన్ అంగిరేకుల నాగార్జున, ఎస్ ఎల్ కే చైర్మన్ సుంకరి నగేష్, ప్రత్యేక అతిథులుగా మాజీ వార్డు కౌన్సిలర్ సుంకరి రమేష్ అరుణ, న్యూ సిటీ సెంట్రల్ స్కూల్ కరెస్పాండెంట్ ఆర్. శ్రీనివాస్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**విశ్వంభర, షాద్ నగర్:** శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత పవిత్రమైన కార్యం అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలం కందివనం గ్రామపంచాయతీ పరిధిలోని పిట్టల గడ్డ తండాలో నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. హనుమంతుడు హిందూ ధర్మంలో అత్యంత మహోత్తరమైన దేవుడని, ఆయన భక్తి, శక్తి, వివేకం, ధైర్యం, శౌర్యం, అచంచల నిబద్ధతకు ప్రత్యేక అని అభిప్రాయపడ్డారు. నిస్వార్థ సేవతో శ్రీరామచంద్రుడికి ఆయన చేసిన సేవ యావత్ భక్త లోకానికి ఆదర్శనీయమని కొనియాడారు. శ్రీ ఆంజనేయ స్వామిని పూజిస్తే సకల శుభాలు, సంతోషాలు కలుగుతాయని, మానసిక ప్రశాంత నెలకొంటుందని చెప్పారు. తండావాసులు అంజయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు శివ జ్యోతి, అమృ నాయక్, స్థానికులు శివ శంకర్, శంకరయ్య గౌడ్, ఆంజనేయులు, యాదయ్య, నాగరాజు, లక్ష్మణ్ నాయక్, రాజు, రమేష్, వెంకటేష్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ఇత్తడి తొడుగు బహుకరణ బహుకరించిన ఏశాల రామచంద్రయ్య కుటుంబం



**విశ్వంభర, షాబాద్:** షాబాద్ మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ ధ్వజ స్తంభానికి 70 వేల రూపాయల విలువగల ఇత్తడి తొడుగును గ్రామానికి చెందిన ఏశాల రామచంద్రయ్య మనుమలు, మనమరాలు బహుకరించారు. వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం గ్రామంలో బుగ్గ రామేశ్వర స్వామి జాతర చాలా వైభవంగా జరుగుతుందని, కోరిన కోరికలు తీర్చే ప్రత్యక్ష దైవం శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి అని అన్నారు. స్వామివారికి తమ వంతు సహాయం చేసే అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్, ఏశాల సత్యనారాయణ, ఏశాల అరుణ, ఏశాలసుగుణమ్మ, గుర్రం శివనీల, గుర్రం జయశ్రీ, మారేపల్లి పద్మమ్మ, ఏశాల భారతమ్మ, ఏశాల లావణ్య, ఏశాల అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ మహమ్మారిపై అవగాహన సదస్సు



**విశ్వంభర, మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణం లోని జ్ఞానోదయ డిగ్రీ హ్యాండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు జరిగింది. హైదరాబాద్ ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ చదువుతున్న మెట్ పల్లి పట్టణానికి చెందిన దురిశెట్టి భావన పైలెట్ ప్రాజెక్టుగా సొంతహా క్యాన్సర్ పై అవగాహన చేయాలనే ఉద్దేశంతో పలు కళాశాలలో క్యాన్సర్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. భావన మాట్లాడుతూ క్యాన్సర్ కొన్ని కుటుంబాలను వినాశనం చేస్తుందని ఎవరైనా చిన్నచిన్న గడ్డలు గాని క్యాన్సర్ సింటమ్స్ ఏమైనా ఏర్పడితే వెంటనే టెస్ట్ చేయించుకోవాలని అపోహాలకు భయపడవద్దని అశ్రద్ధ వహించద్దని ఇప్పుడు అన్ని రకాల ఆహార పదార్థాలలో కలుషితమైనందున క్యాన్సర్ ప్రబలుతుందని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా అవగాహన సదస్సుకు వచ్చిన దురిశెట్టి భావనని సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోష్, అధ్యాపకులు బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక మొరం వాహనాల తనిఖీ నిర్వహించిన ఆర్టీవో

**విశ్వంభర: నిజామాబాద్ జిల్లా** డిచ్పల్లి మండలం మాధనగర్ వద్ద ఆర్టీవో అధికారులు వాహనాల తనిఖీ నిర్వహించారు. అతివేగంతో వస్తున్న పలు వాహనాలకు జరిమానా విధించిన్నట్లు అధికారులు తెలిపారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఓవర్ లోడ్ లారీలో నిర్లక్ష్యపు డ్రైవింగ్ సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ జరిమానా విధించారు. ఓవర్ లోడ్ లారీలు ధర్మ కంఠ పత్రం లారీ డ్రైవర్స్ వద్ద ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా లారీ ఓనర్లరే బాధ్యత తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులు కోరారు.

## కామ్రేడ్ కుంభం రాములు ప్రథమ వర్ధంతి



**విశ్వంభర, డిండి:** డిండి మండలం కందుకూరు గ్రామ సిపిఐ సీనియర్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ కుంభం రాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్మించిన స్మారక స్థూపానికి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి మైనోద్దీన్, గీతా పనివారల సంఘం రాష్ట్ర నాయకులు కొండకోటయ్య, సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, శాఖ కార్యదర్శి ఇడమోని శ్రీను, ఎండి జమీల్ పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాంబండ శ్రీ రామలింగేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపు



**విశ్వంభర, కుల్కచర్ల:** కుల్కచర్ల మండలం పాంబండ శ్రీ రామలింగేశ్వర దేవస్థానం పెద్ద జాతర సంబంధించిన హుండీ లెక్కింపు జరిగింది. లెక్కింపగా రూ.ఈ 3,36,895లు వచ్చాయి. స్వామి వారికీ మొక్కుబడుల రూపంలో వచ్చిన 8 కోడెలు చిన్నవి వేలంపాట వేయగా రూ. 64,500లు బండఎల్కి చర్ల గ్రామానికి చెందిన రైతులు దక్కించుకున్నారని దేవాలయ కార్యనిర్మాధికారి బాల నరసయ్య, దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శాంతికుమార్, దేవాలయ ధర్మకర్త మండలి, దేవాలయ అర్చకులు, భక్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీరేశం

### కక్కిరేణి గ్రామములో ధాన్యము కొనుగోలు కేంద్రం ప్రారంభం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రామన్నపేట మండలానికి సంబంధించిన 74 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే రామన్నపేట మండలములోని కక్కిరేణి గ్రామములో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వీరేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబందిత మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సీట్లు సాధించిన 6గురు విద్యార్థులు అభినందించిన మండల విద్యాధికారి




**విశ్వంభర, త్రిపురారం:** త్రిపురారం మండలంలోని మాటూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఆరుగురు విద్యార్థిని విద్యార్థులు 5వ తరగతి గురుకుల సీట్లు సాధించారని విద్యాధికారి రమావత్ రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ పాఠశాలను సందర్శించి సీట్లు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు మరియు సాధించడంలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ధానావత్ గౌతమ్ అనే విద్యార్థి స్టేట్ జనరల్ ర్యాంక్ 968, ఎస్టి కేటగిరిలో స్టేట్ ర్యాంక్ 114 సాధించగా, జిల్లా జనరల్ కేటగిరి విభాగంలోను 127 ర్యాంకు, ఎస్టి కేటగిలో 59వ ర్యాంక్ సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు అన్ని రకాల సామర్థ్యాలు కలిగి ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా, క్రమశిక్షణ తో కూడిన ఇతర నైపుణ్యాలు సమర్థవంతంగా ఉంటాయని తెలియజేశారు. మాటూర్ పాఠశాల నుండిఎక్కువ మంది విద్యార్థులు గురుకులాలలో ఎంపికైనందున చైర్మన్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఈసీ విద్యాసాగర్ పాఠశాల వార్షికోత్సవం

**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. . ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ గ్రూప్ ప్రమోటర్ కౌశిక్, రిటైర్డ్ టీచర్ బాలగోని యాదయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి భూములపై పోలీసుల కీలక ఆదేశాలు




**విశ్వంభర, హైదరాబాద్:** గంచె గచ్చిబౌలి భూములపై పోలీస్ శాఖకీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఈ భూముల వద్దకు ఎవరూ రావొద్దని సూచనలు చేసింది. బయటి వ్యక్తులపై నిషేధం విధించింది. ఎట్టి పరిస్థితుల్లో కూడా సంబంధం లేని వ్యక్తులను ఆ భూముల్లోకి ఎంటర్ కానివ్వొద్దని స్థానిక పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా ఆంక్షలు అతిక్రమించి.. ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి రెవెన్యూ సర్వే నం.25లో గల 400 ఎకరాల భూమిపై ప్రస్తుతం రాద్ధాంతం నడుస్తోన్న విషయం తెలిసిందే.మరోవైపు ఈ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర సుప్రీంకోర్టు (Supreme Court) ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అక్కడ కొనసాగుతున్న పనులు తక్షణమే ఆపేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, చెట్లు కొట్టే ముందు సీఈసీ అనుమతి తీసుకోవాలని సూచించింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది.

## గ్రూప్ 1 ఫలితాల్లో అవకతవకలు



విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు రాసిన వారిలో 40% మంది తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని, కాని వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో ఎందుకు లేరని ప్రశ్నించారు. రాష్ట్రంలో మెయిన్స్ పరీక్షలు మొత్తం 46 కేంద్రాల్లో జరగగా కేవలం 2 కేంద్రాల్లోనే 72 మంది ఎలా టాప్ ర్యాంక్ పొందారో చెప్పాలని కమిషన్ ను డిమాండ్ చేశారు. అలాగే 25 సెంటర్ల నుంచి ఒక్కరు కూడా టాప్ లో లేకపోవడం వెనుక గల మతలబు ఏమిటో చెప్పాలని నిలదీశారు.18, 19వ సెంటర్లలో కూడా ఏదో గోల్ మాల్ జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు. ఇవన్నీ నమ్మశక్యంగా లేవని.. వీటిపై ప్రభుత్వం తక్షణమే కమిటీ వేసి విచారణ జరిపించాలని అన్నారు. అప్పటి వరకు నియామక పత్రాలు అందజేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఒక్కరికి నష్టం జరిగినా అది అన్యాయమేనని.. తక్షణమే ఈ వ్యవహారంపై దృష్టిపెట్టాలని రాకేశ్ రెడ్డి సూచించారు.

## సీఎంగా మీరు కొత్తేమో కానీ మీ పార్టీ కొత్త కాదు: ఈటల రాజేందర్



**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్ర ఆర్థిక స్తోమతకు మించి హామీలు ఇచ్చి ఇప్పుడు వాటి అమలు కోసం భూములు అమ్మకానికి పెట్టడం ఏంటని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొత్త కావొచ్చు కానీ కాంగ్రెస్ పార్టీ కొత్త కాదు. అలాంటప్పుడు అనాలోచితంగా హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చేందుకు ప్రభుత్వ భూములే కాకుండా యూనివర్సిటీ భూములు అమ్మాలనుకునే పిచ్చిప్రయత్నాలు చేయకూడదన్నారు. ప్రభుత్వ భూములు ఏ ప్రభుత్వం అమ్ముకోవాలనే ప్రతిపాదనలు పెట్టినా తాను వ్యతిరేకించానన్నారు. హామీలు ఇచ్చిననాడు వాటిని ఎలా అమలు చేస్తారని అడిగితే కడుపు కట్టుకుని అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు భూములు అమ్ముతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అప్పనంగా అడ్డగోలుగా అమ్ముకోవాలని చూస్తే తాము కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ కలిస్తే వారు తక్షణమై స్పందించారన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఏంచెప్పిందో తెలుసని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్ లో రూ.70 వేల కోట్లు ఖర్చుపెట్టలేకపోయామని ప్రభుత్వమే చెబుతోంది. 2025-26 సంవత్సరానికి రూ.3 లక్షల 4 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినా రివైస్డ్ ఎస్టిమేషన్ లో పూర్తిగా ఖర్చు పెట్టలేని నిస్సాహాయతకు రాష్ట్ర ప్రభుత్వం వస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర మంత్రులమంతా ప్రయత్నం చేస్తున్నామని ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు

## ఫుడ్ పాయిజన్.. 11 మంది విద్యార్థులకు అస్వస్థత

**విశ్వంభర, తిరుపతి:** తిరుపతిలో ఫుడ్ పాయిజన్ఘటన కలకలం రేపింది. చిల్లకూరులోని చిల్డ్రన్స్ హోంలో భోజనం తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కడుపులో నొప్పి, వాంతులతో బాధ పడ్డారు. దీంతో వారందరిని ఆస్పత్రికి తరలించారు. మిగిలిపోయిన బిర్యానీని టిఫెన్‌గా పెట్టడం వల్ల అస్వస్థతకు గురైనట్లు విద్యార్థులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీశారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. సమగ్ర రిపోర్టు ఇవ్వాలని అధికారులకు సూచించారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని సబ్ కలెక్టర్ రాఘవేంద్ర తెలిపారు.

## ఇతర రాష్ట్రాల్లో రేవంత్ ఫోటో పెడితే ఇక్కడ కూడా ఆలోచిస్తాం: ప్రభుత్వ విప్ అడ్లూరి




విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణకు రావాల్సిన వాటాను సక్రమంగా ఇచ్చి, పథకాలలో ఫోటో పెట్టడం గురించి మాట్లాడాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల పంపిణీ విషయంలో ప్రధాని మోడీ ఫోటో ఎందుకు పెట్టాలని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తుంటే మా ఫోటో పెట్టండి అని అడగడానికి గల కారణమేంటో చెప్పాలన్నారు. పథకాలలో కేంద్రానికి వాటా ఉందని చెబితే.. మరి కేంద్రానికి రాష్ట్రం నుంచి దామాషా ప్రకారం ఇచ్చే నిధులను వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పన్నుల ద్వారా తెలంగాణ నుంచి వసూలు చేసిన డబ్బులను ఇతర రాష్ట్రాలకు పంచుతున్నారని, వేరే రాష్ట్రాల్లో ప్రధాని మోడీ ఫోటో పక్కన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెడుతున్నారా అని నిలదీశారు. వేరే రాష్ట్రాల్లో మోడీ ఫోటో పక్కన రేవంత్ రెడ్డి ఫోటో పెడితే తెలంగాణలో కూడా మోడీ ఫోటో పెట్టడం గురించి ఆలోచన చేస్తామని అన్నారు. పేదలకు పంపిణీ చేసే సంక్షేమ పథకాలలో మా వాటా ఉంది మా ఫోటో పెట్టండి అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన వాటాను దామాషా ప్రకారం చెల్లించి, తర్వాత ఫోటో గురించి మాట్లాడాలని మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిధుల విషయంలో తెలంగాణకు అన్యాయమే చేస్తోర్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు సరైన వాటా చెల్లించకుండా మాకు వాటా ఉన్నదని మాట్లాడే నైతిక హక్కు కేంద్రమంత్రులకే కాదు.. ప్రధాన మంత్రికి కూడా లేదని ప్రభుత్వ విప్ ఫైర్ అయ్యారు.

## రాహుల్ గాంధీకి హరీష్ రావు బహిరంగ లేఖ



**విశ్వంభర, హైదరాబాద్:** హెచ్సీయూ భూవివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావుబహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న పనుల గురించి తనకు చాలా ఆందోళనగా ఉందని, మీరు చెప్పే సూత్రాలకు వారంతా విరుద్ధంగా పని చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. మీరు రాజ్యాంగాన్ని కాపాడాలని చెబుతారు, కానీ ఇక్కడ మీ పార్టీ ముఖ్యమంత్రి దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల హామీల్లో, పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా చేస్తామని మీరు చెప్పారు కానీ, తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి 10 మంది ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి తమ పార్టీలోకి తీసుకున్నారన్నారు. ఈ విషయంలో సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టు గురించి తప్పుడు వ్యాఖ్యలు చేయడంతో కోర్టు కూడా ఆయన్ని తప్పు పట్టిందని గుర్తు చేశారు.మీరు బుల్డోజర్లతో ఇళ్లు కూల్చడాన్ని వ్యతిరేకిస్తారని, కానీ.. ఇక్కడేమో పేదల ఇళ్లను హైడ్రా, మూసీ నది పేరుతో కూల్చేస్తున్నారని, హెచ్సీయూలో 100 ఎకరాల చెట్లను నాశనం చేశారన్నారు. ఎన్నో వన్యప్రాణులకు, నెమళ్లు, ఇతర పక్షుల ఇళ్లు లేకుండా పోయాయని తెలిపారు. హెచ్సీయూలో విద్యార్థులు, ప్రొఫెసర్లపై పోలీసులు లాఠీచార్జ్ చేస్తే... అందరూ ఈ చర్యను తీవ్రంగా తప్పు పడితే.. కానీ మీ పార్టీ మాత్రమే మౌనంగా ఉందన్నారు. రోహిత్ వేముల మరణం తర్వాత మీరు హెచ్సీయూకి వచ్చి విద్యార్థులకు అండగా ఉంటానని చెప్పారు.. కానీ ఇప్పుడు పోలీసు దాడి జరిగినప్పుడు ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆపమని చెప్పే వరకు ఈ దాడులు ఆగలేదని, హెచ్సీయూ విద్యార్థులు, తెలంగాణ ప్రజల తరపున మీరు ఎందుకు మాట్లాడలేదో చెప్పాలని లేఖలో డిమాండ్ చేశారు.మీరు అదానీ గ్రూప్‌ను వ్యతిరేకిస్తారు, కానీ ఇక్కడ మీ ముఖ్యమంత్రి వాళ్లను తెలంగాణకు ఆహ్వానిస్తున్నారని, నల్గొండలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం గ్రామాల భూమిని బలవంతంగా తీసుకుంటున్నారని, లగచర్లలో ఆదివాసీ రైతులపై పోలీసులు దాడి చేశారని.. ఏ సందర్భంలో కూడా మీరు ఎందుకు పట్టించుకోలేదన్నారు. మీరు మోడీని వ్యతిరేకిస్తారు, కానీ మీ ముఖ్యమంత్రి ఆయన్ని "బడే భాయ్" అంటున్నారని... ఈ పనులన్నీ మీ సమ్మతితో జరుగుతున్నాయా, లేక మీరు మౌనంగా ఉంటున్నారా? తెలంగాణ ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. మీరు ఈ సమస్యలను సీరియస్‌గా తీసుకుని, మీ ముఖ్యమంత్రికి సరైన దారి చూపాలని కోరుతున్నట్టు హరీష్ రావు తన లేఖలో పేర్కొన్నారు.

## కోకాపేట భూములపై లేని ప్రేమ ఈ భూములపై ఎందుకు..? కేటీఆర్ పై నిరుద్యోగుల ఫైర్




**విశ్వంభర, హైదరాబాద్:** బీఆర్ఎస్ హయాంలో వేలం వేసిన భూములను తిరిగి ఇచ్చేయాలని నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. కోకాపేటలో ఉన్న ప్రభుత్వ భూములను గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం ద్వారా విక్రయించింది. ఈ భూములను తిరిగి తీసుకోవాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే హెచ్‌సీయూ భూముల పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటంపై మండిపడ్డారు. కేటీఆర్ కు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. వీ నీడ్ జాబ్స్, సేవ్ నియో పొలిస్, కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా.. కోకాపేట నియో పోలీస్ భూములను తిరిగి ఈకో పార్క్ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలం వేసిన ఈ భూములను ఈకో పార్క్ (Eco Park) చేయాలని ఆందోళన బాట పట్టారు. కంచ గచ్చిబౌలి భూముల్లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, ఐటీ కంపెనీల నిర్మాణానికి పూనుకున్న ప్రభుత్వాన్ని కేటీఆర్ వ్యతిరేకించడం విడ్డూరంగా ఉందని నిరుద్యోగులు ఎద్దేవా చేశారు. కోకాపేట భూములను వేలం వేసినప్పుడు పర్యావరణంపై లేని ప్రేమ.. కంచ గచ్చిబౌలి భూములపై ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కోట్లాది రూపాయల ముడుపులు తీసుకొని మై హోమ్ రాజపుష్ప లాంటి సంస్థలకు భూములను కట్టబెట్టారని ఆరోపించారు.అలాగే నిరుద్యోగుల కోసం ప్రభుత్వం చేస్తున్న పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ నాయకులకు నిరుద్యోగులు తీవ్ర హెచ్చరికలు చేశారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో విపక్షాలు తీవ్ర ఆందోళనలు చేస్తున్నాయి. అవి హెచ్‌సీయూ కి చెందిన భూములు అని, వాటిపై ప్రభుత్వానికి ఎటువంటి అధికారం ఉండదని తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిరుద్యోగులు బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టడం ఆసక్తికరంగా మారింది. దీంతో హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ కావాలనే రాజకీయాలు చేస్తున్నదా?, కాంగ్రెస్ చేస్తున్న కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోందా? అనేది చర్చనీయాంశంగా మారింది.

## ప్రభుత్వ వైద్యులపై ప్రజలకు నమ్మకం కలగాలి



**విశ్వంభర, ములుగు ప్రతినిధి :** పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు డాక్టర్లపై నమ్మకం కలిగేలా వైద్యం అందించాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు. శుక్రవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి సమావేశ మందిరంలో జిల్లాలో పనిచేస్తున్న కలెక్టర్ దివాకర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్య నిపుణులు,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బందితో మంత్రి సీతక్క అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోగులకు అందిస్తున్న వైద్యంపై పీహెచ్సీల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సాధారణ ప్రజలే మనకు దేవుళ్లుగా భావించి మానవీయ కోణంలో, జనంతో మమేకమై ప్రజలు గుర్తించుకునేటట్లు ప్రేమ, ఆప్యాయతలతో మెరుగైన వైద్య సేవలు అందించాలని, అప్పుడే సాధారణ ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు దేవుళ్లతో సమానమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తే రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించరని అన్నారు.ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి మండల కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## మేం అధికారంలోకి రాగానే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయి..

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒకే తాటి మీద నడుస్తున్నాయని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. హెచ్‌సీయూ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్, బీజేపీ లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన.. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ , కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మంచి అండర్‌స్టాండింగ్ తో ముందుకు పోతున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ రెండు పార్టీలు ఒకటయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలపై ఆవేశంతో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.కొందరు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని మార్ఫింగ్ చేసిన ఫోటోలను పోస్ట్ చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ కు చెందిన సోషల్ మీడియా పెయిడ్ ఆర్టిస్టులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విషయంలో ఎన్నో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వివిధ రాష్ట్రాల్లో ఉన్న సోషల్ యాక్టివిస్టులను, ఎన్విరాన్‌మెంటలిస్టులను సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నడిబొడ్డున పులులు, సింహాలు, ఏనుగులు వంటి జంతువులు సంచరిస్తున్నాయని, జూపార్క్ కంటే ఎక్కువ జంతువులు అక్కడ ఉన్నాయని ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అంతేగాక ఇలాంటి వాళ్లు తప్పుడు ప్రచారాలతో దేశాన్నే కన్ఫ్యూజ్ చేస్తున్నారని చామల ఫైర్ అయ్యారు.



## ప్రభుత్వానికి మేము చెప్తే వింటారా! రాజకీయాలు మిత్ర బంధాలు వేరు.. సీపీఐ నారాయణ



**విశ్వంభర, హైదరాబాద్:** భూముల విషయంలో ప్రభుత్వానికి మేము చెప్తే వింటారా? మా మాట వింటారా? మేము మా అభిప్రాయం చెప్తాం.. అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ హాట్ కామెంట్స్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రాజకీయాలు మిత్ర బంధాలు వేరు.. ప్రస్తుత హెచ్‌సీయూ భూముల సమస్య వేరు అని చెప్పారు. రాజకీయాల్లో ఎవరికి ఎవరు శాశ్వత మిత్రులు కాదు.. శాశ్వత శత్రువులు కాదని అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో హెచ్‌సీయూకు భూములు కేటాయించారని వివరించారు. భూముల ధరలు పెరగడంతో అందరి కన్ను సెంట్రల్ యూనివర్సిటీ భూముల పై పడిందన్నారు.వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేర్ ఆస్పత్రి యాజమాన్యం అక్కడ ఆసుపత్రి కోసం సహకరించాలని కోరిందని, అయితే విద్య వ్యవస్థకే ఆ భూములని అప్పట్లోనే మేము స్పష్టం చేశామని గుర్తుకు చేశారు. విద్య వ్యవస్థ విస్తృతికి ఈ భూములను ఉపయోగించాలని నారాయణ కోరారు. జనం పెరుగుతుంది కానీ, భూమి పెరగదు కదా, ప్రభుత్వ భూములు అమ్మ కూడదన్నారు. గత ప్రభుత్వాలు భుములు అమ్మారు అంటున్నారు.. వాళ్ళు ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నారు కదా.. చట్ట ప్రకారం ప్రభుత్వానికి ఈ భూములు వచ్చాయి.. రేవంత్ రెడ్డికి భూములు ఇవ్వలేదు.. అని నారాయణ వివరించారు. ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల విషయంలో పునరాలోచించాలని, వెంటనే ఈ భూముల జోలికి పోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు.యూనివర్సిటీ భూములను వ్యాపార వస్తువుగా చూడొద్దన్నారు. విద్యార్థులను కొడుతుంటే.. భూముల అమ్మే ప్రయత్నం చేస్తే ఊరుకుంటామా? అని నిలదీశారు. వక్ఫ్ బిల్ పై నారాయణ మాట్లాడుతూ.. వక్ఫ్ బిల్లుకు ఆమోదం రావడంతో లౌకిక వ్యవస్థకు చీకటి రోజులు వచ్చాయని అన్నారు. రెండు సభలను బుల్డోజ్ చేశారని, రాజ్యాంగానికి ఏం విలువ ఉందని మండిపడ్డారు. పార్లమెంటులో బిల్లు అయినప్పటికీ కూడా బయట మా ఆందోళనలు

## మజ్లిస్‌ను గెలిపించేందుకు పోటీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ దూరం: బండి సంజయ్



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమేనని తేలిపోయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆ రెండు పార్టీల మధ్య ఫెవికాల్ బంధం కొనసాగుతోందన్నారు. డీలిమిటేషన్ పేరుతో మొన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనయని, త్వరలో తెలంగాణలో కలిసే బహిరంగ సభను నిర్వహించబోతున్నాయని అన్నారు. ఈ బహిరంగ సభ ఏర్పాట్లు రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నయని, ఎవరిని పిలవాలో కలిసే డిసైడ్ చేస్తున్నాయన్నారు. అట్లాగే నిన్న పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై నిర్వహించిన ఓటింగ్ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశాయని చెప్పారు.ఈ రోజు జీహెచ్ఎంసీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్‌కు చివరి రోజు అని, అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబెట్టకుండా మజ్లీస్ అభ్యర్థికి మద్దతుగా నిలిచాయని ఆరోపించారు. ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు అవినీతికి పాల్పడ్డారని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా కాంగ్రెస్ నాయకులంతా కోడైకూశారని, విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం, ధరణి పోర్టల్ లో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారని గుర్తుకు చేశారు. ఫార్ములా ఈ రేసులో కేటీఆర్ అవినీతి చేశారని పదేపదే ప్రచారం చేశారని, అధికారంలోకి రాగానే కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపుతామని కాంగ్రెస్ నేతలు.. తీరా గెలిచాక డబ్బు సంచులకు అమ్ముడుపోయి బీఆర్ఎస్ తో కుమ్మక్కై అవినీతి కేసులన్నీ నీరుగారుస్తున్నారని ఆరోపింపచారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అని ప్రశ్నించారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడంవల్ల గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు పోటీ చేయాల్సిన 30 చోట్ల మజ్లిస్ పోటీ చేసి గెలిచిందని, ఇప్పుడు బీసీ జాబితా ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంవల్ల విద్య, ఉద్యోగాల్లో బీసీలకు తీరని అన్యాయం జరగబోతోందని అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి హైదరాబాద్‌ను మజ్లిస్ పార్టీ చేతుల్లో పెట్టడానికి సిద్ధమయ్యాయని, కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు, కుమ్మక్కు రాజకీయాలపై తెలంగాణ సమాజం ఆలోచించాలని బండి సంజయ్ కోరారు.

## మీకు గులాంగిరీ చేసేటోళ్లకే పోస్టులు, టికెట్లా.. కిషన్ రెడ్డిపై రాజాసింగ్ ఫైర్

విశ్వంభర, హైదరాబాద్: హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సమరశంఖం పూరించింది. ఈ మేరకు ఇవాళ భారతీయ జనతా పార్టీ తమ అభ్యర్థిగా సీనియర్ నేత గౌతమ్ రావుపేరును పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై బీజేపీ సీనియర్ నేత గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ , రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని ఉద్దేశించి పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఎంత ముఖ్య నాయకుడైతే మాత్రం సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాని కి చెందిన వారికే అవకాశం ఇస్తారా.. అని ప్రశ్నించారు. మిగతా పార్లమెంట్ల పరిధిలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇంకెవరూ కంటికి కనిపించలేదా అని ఫైర్ అయ్యారు. మీకు గులాంగిరీ చేసేటోళ్లకే పోస్టులు, టికెట్లను పంచిపెడతారా అంటూ రాజాసింగ్ తీవ్రం అసహనం వ్యక్తం చేశారు.కాగా, ఇటీవలే ఆయన రాష్ట్ర నూతన అధ్యక్షుడి నియామకంపై కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అధ్యక్ష పదవి నిఖార్సైన పార్టీ నేతలకు మాత్రమే ఇవ్వాలని కేంద్ర అధినాకయత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతలతో రహస్యంగా సమావేశాలు అయ్యే వారికి ఎట్టి పరిస్థితుల్లో అధ్యక్ష పదవి ఇవ్వొద్దంటూ కామెంట్ చేశారు. పార్టీ అధ్యక్షుడి కోసం పని చేసే వారికి కాకుండా.. పార్టీకి, కార్యకర్తల కోసం పనిచేసే వారికి ప్రెసిడెంట్ పోస్ట్ ఇస్తే.. బాగుంటుదని చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.

## చెన్నై అభిమానులకు పెద్ద పండగే..

### ఆ మ్యాచ్‌కు కెప్టెన్‌గా ధోనీ?



**చెన్నై:** చెన్నై సూపర్ కింగ్స్ ( మ్యాచ్‌లు చూసేందుకు తరలివచ్చే అభిమానుల్లో ఎక్కువ మంది ధోనీ ఆటను చూసేందుకే వస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. తమ అభిమాన ఆటగాడు క్రీజులో అలా కనిపిస్తే చాలు.. వారిలో ఎక్కడా లేని జోష్ వస్తుంది. అందుకు తగ్గట్టే మైదానాలు మార్మోగిపోతుంటాయి. మహీకి అభిమానుల్లో అంత క్రేజ్ ఉంది మరి. ప్రత్యర్థి జట్టు అభిమానులూ అతడిని ఆరాధిస్తుంటారు. మరి అలాంటి ధోనీ.. చెన్నై జట్టుకు కెప్టెన్సీ చేసే అవకాశం మరోసారి వస్తే.. ఇక అభిమానులకు ఆ రోజు పెద్ద పండగే.ఏప్రిల్ 5న సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌కు ధోనీ కెప్టెన్సీ వహించే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే.. గత మ్యాచ్‌లో గాయపడ్డ సారథి రుతురాజ్ గైక్వాడ్ .. పూర్తిస్థాయిలో కోలుకోకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. రుతురాజ్ గాయంపై ఆ జట్టు బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీ స్పందించాడు. చెపాక్ స్టేడియంలో ప్రాక్టీస్ సందర్భంగా అతడి ఫిట్‌నెస్‌ను అంచనా వేస్తామని తెలిపాడు. అతడు ఆడేది.. లేనిది.. మ్యాచ్ రోజే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశాడు. రుతురాజ్ ఈ మ్యాచ్‌కు దూరమైతే.. కెప్టెన్‌గా ఎవరికి అవకాశం ఇస్తారని ప్రశ్నించగా.. స్టంప్స్ వెనకలా చురుగ్గా కదిలే ఓ 'యువకుడికి' అంటూ హింట్ ఇచ్చాడు. రుతురాజ్ ఇప్పటికీ నొప్పితో బాధపడుతున్నాడని తెలిపాడు. శనివారం జరిగే మ్యాచ్‌కు రుతురాజ్ దూరమైతే.. మహీయే కెప్టెన్ అన్నమాట. దీంతో సారథ్య బాధ్యతల్లో ధోనీని మరోసారి చూసే అవకాశం అభిమానులకు దక్కనుంది.

ఇక మహేంద్ర సింగ్ ధోనీ.. చివరి సారిగా చెన్నైకి 2023లో కెప్టెన్సీ చేశాడు. ఆ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టాడు. ఐదు సార్లు టైటిల్ అందించి.. ఎక్కువ సార్లు టైటిల్ గెలిచిన ముంబయి సరసన చెన్నైని నిలిపాడు. ఆ తర్వాత సీజన్ నుంచి రుతురాజ్ సారథ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.

## డ్రగ్స్ కేసులో స్టార్ క్రికెటర్ అరెస్ట్

### ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విశ్వంభర, స్పోర్ట్స్** : కెనడా కెప్టెన్ నికోలస్ కిర్టన్ డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయినట్టు వెస్టిండీస్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఆదివారం బార్బడోస్‌లోని గ్రాంట్లీ ఆడమ్స్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎయిర్‌పోర్టులో పట్టుబడిన 20 పౌండ్ల గంజాయికి సంబంధించి దర్యాప్తులో అతన్ని విచారిస్తున్నట్టు సమాచారం. నికోలస్ అరెస్ట్‌పై కెనడా క్రికెట్ బోర్డు స్పందించింది. నికోలస్‌పై ఆరోపణలు, అరెస్ట్‌ను క్రికెట్ కెనడా ధ్రువీకరించింది. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణిస్తామని చెప్పింది. ఆటలో సమగ్రత, జవాబుదారీతం వంటి అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి ఉన్నామని పేర్కొంది. అదే సమయంలో కెనడా క్రికెట్ జట్టు త్వరలో జరగబోయే నార్త్ అమెరికా కప్‌పై ఫోకస్ పెట్టినట్టు తెలిపింది. బార్బడోస్‌లో పుట్టిన నికోలస్ కెనడా జాతీయ జట్టుకు ఆడుతున్నాడు. 2024లో అతను కెప్టెన్‌గా నియామకమయ్యాడు. డ్రగ్స్ కేసులో నికోలస్ అరెస్ట్ అవడం క్రికెట్‌లో కలకలం రేపింది.



# ఆఖరి ఓవర్లో తడబడ్డ ముంబయి..

**○ ఉత్కంఠ పోరులో లక్నో విజయం**

లక్నో: ఐపీఎల్ 18 లో లక్నో సూపర్ జెయింట్స్ రెండో విజయం సాధించింది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆ జట్టు 12 పరుగుల తేడాతో గెలుపొందింది. 204 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన హార్దిక్ సేన 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (67: 43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), నమన్ ధీర్ (46: 24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగారు. ముంబయి విజయానికి చివరి ఓవర్లో 22 పరుగులు అవసరం కాగా 9 పరుగులే వచ్చాయి. లఖ్‌నవూ బౌలర్లలో శార్దుల్ ఠాకూర్, ఆకాశ్ దీప్, దిగ్వేశ్, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు. నాలుగు ఓవర్లువేసి కేవలం 21 పరుగులు ఇచ్చిన దిగ్వేశ్‌కు ప్లేయర్ ఆఫ్ ది అవార్డు వచ్చింది.

**చెలరేగిన నమన్, సూర్య..**

204 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయికి రెండో ఓవర్లోనే షాక్ తగిలింది. ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో ఓపెనర్ విల్ జాక్స్ (5) రవిబిష్ణోయ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో రికెల్టన్ ఔటయ్యాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన నమన్‌ధీర్ లఖ్‌నవూ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆకాశ్‌దీప్ వేసిన నాలుగో ఓవర్లో వరుసగా రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లు కొట్టాడు. అవేశ్ ఖాన్ వేసిన ఐదో ఓవర్లో సూర్య సిక్స్ కొట్టాడు. అనంతరం ఇద్దరు బ్యాటర్లు ఫోర్లతో స్కోర్ బోర్డును



ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో దిగ్వేశ్ వేసిన తొమ్మిదో ఓవర్ తొలిబంతికి నమన్ బౌల్డ్ అయ్యాడు. వికెట్ పడ్డప్పటికీ మరో ఎండ్‌లో ఉన్న సూర్యకుమార్ మరింత దూకుడుగా ఆడాడు. అవేశ్ ఖాన్ వేసిన 11 ఓవర్లలో వరుసగా రెండు ఫోర్లు కొట్టాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో ఫోర్ కొట్టిన సూర్య అర్ధ శతకం (31 బంతుల్లో) చేశాడు. దీంతో 15 ఓవర్లు ముగిసే సరికి ముంబయి 143/3 పరుగులతో నిలిచింది.

అవేశ్‌ఖాన్ బౌలింగ్‌లో 17వ ఓవర్ తొలి బంతికి సూర్య భారీ షాట్ కొట్టబోయి.. అబ్దుల్ సమద్‌కు చిక్కాడు. దీంతో క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్య (28*: 16 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. చివరి రెండు ఓవర్లలో ముంబయి విజయానికి 29 పరుగులు అవసరం కాగా.. ఆ జట్టు విజయం సాధిస్తుందని అంతా అనుకున్నారు. 19వ ఓవర్లో తొలి ఐదు బంతులకు కేవలం ఐదు సింగిల్సే వచ్చాయి. దీంతో ఇరుజట్లలోనే ఉత్కంఠ పెరిగింది. మరో బ్యాటర్ తిలక్ వర్మ (25: 23 బంతుల్లో 2 ఫోర్లు) పరుగులు తీయడానికి ఇబ్బంది పడ్డాడు. ఈక్రమంలో అదే ఓవర్‌లో రిటైర్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దీంతో క్రీజులోకి శాంట్నర్ వచ్చాడు. ఇక చివరి ఓవర్లో 22 పరుగులు అవసరం అయ్యాయి. తొలి బంతికి హార్దిక్ సిక్స్ కొట్టాడు. రెండో బంతికి 2 పరుగులు తీశారు. తర్వాతి నాలుగు బంతుల్లో కేవలం ఒక సింగిలే తీశారు. దీంతో ముంబయి విజయం ముంగిట బోల్తాపడింది.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (60: 31 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), మార్క్రమ్ (53: 38 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) దంచికొట్టారు. తొలి వికెట్‌కు ఈ జోడీ 76 పరుగులు చేసి జట్టుకు శుభారంభం అందించారు. అయుష్‌బదోనీ (30: 19 బంతుల్లో 4 ఫోర్లు), డేవిడ్ మిల్లర్ (27: 14 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) రాణించారు. కెప్టెన్ రిషబ్ పంత్ (2) మరోసారి విఫలమయ్యాడు. పూరన్ (12), అబ్దుల్ సమద్ (4), శార్దుల్ ఠాకూర్ (5*), ఆకాశ్ దీప్ (0), అవేశ్ ఖాన్ (2*) పరుగులు చేశారు. ముంబయి బౌలర్లలో కెప్టెన్ హార్దిక్ అదరగొట్టాడు. 4 ఓవర్లు వేసిన పాండ్య 36 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. బౌల్ట్, అశ్వని కుమార్, విఘ్నేశ్ పుతూర్ ఒక్కో వికెట్ తీశారు.

## సోషల్ మీడియాలో జోక్‌గా మారిన సన్‌రైజర్స్ హైదరాబాద్

### 300 లోడింగ్.. కావ్య పాప జట్టుకు ట్రోలింగ్!





**విశ్వంభర, క్రీడావిభాగం :** ఐపీఎల్ 2024 నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు భిన్నంగా కనిపిస్తోంది. ఆ జట్టు బలాన్ని బ్యాటింగ్ ఆర్డర్ ద్వారా అంచనా వేయవచ్చు. ఈ జట్టు ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు చేసిన జట్టు కూడా. గత సీజన్ లో సన్‌రైజర్స్ ఐపీఎల్ లో ఆర్సీబీపై అత్యధిక స్కోరు 287 పరుగులు చేసింది. ఈ సీజన్ ప్రారంభానికి ముందు 300 మార్కును చేరుకోగలదని అనిపించింది. దీనిని కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా ఊహించాడు. సీజన్ 18 తొలి మ్యాచ్ లో హైదరాబాద్ జట్టు 300 పరుగుల మార్కును చేరుకోగలదనే సందేశాన్ని ఇచ్చింది కానీ తర్వాత కెప్టెన్ పాట్ కమ్మిన్స్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్ఆర్‌హెచ్ 4 మ్యాచ్ లలో ఒక మ్యాచ్ మాత్రమే గెలిచింది. వరుసగా 3 మ్యాచ్‌ల్లో ఓటమిని చవిచూసింది. సన్ రైజర్స్ హైదరాబాద్ ఆడే ప్రతి మ్యాచ్ కు ముందు అభిమానులు 300 లోడింగ్ అంటూ కామెంట్లు చేసేవారు. అంటే ఫ్యాన్స్ జట్టుపై అంతగా ఆశలు పెంచుకున్నారు. 300 స్కోరు పక్కనపెడితే అందులో సగం కూడా జట్టు చేయలేకపోతంది. కేకేఆర్ చేతిలో ఓటమి తర్వాత కావ్య మారన్ జట్టును ఇప్పుడు సోషల్ మీడియాలో ఎగతాళి చేస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో పిచ్ బ్యాటింగ్ కు అనుకూలించడంతో అక్కడ భారీ పరుగులు చేస్తున్నారని.. మిగతా స్టేడియాల్లో పిచ్, పరిస్థితులను అంచనా వేయకుండా బ్యాట్ ఊపడమే పనిగా పెట్టుకున్నారని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**జోక్‌గా మారిన సన్‌రైజర్స్ హైదరాబాద్**

300 పరుగులు సాధించాలనే కలలతో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 120 పరుగులకే ఆలౌట్ అయింది. బలమైన బ్యాటింగ్ కు పేరుగాంచిన హైదరాబాద్ జట్టు ఈ మ్యాచ్ లో చాలా పేలవంగా బ్యాటింగ్ చేసింది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ కూడా జట్టు విజయానికి సాయం చేయలేకపోయారు. ఆ తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును సోషల్ మీడియాలో ఎగతాళి చేస్తున్నారు. మళ్లీ 300 లోడింగ్ అంటూ కామెంట్లు చేయొద్దని పేర్కొంటున్నారు. కేకేఆర్ బౌలర్ల ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ పూర్తిగా విఫలమైంది. ఈ మ్యాచ్ లో ట్రావిస్ హెడ్ 4 పరుగులు చేసి ఔట్ కాగా.. అభిషేక్ శర్మ 2 పరుగులు, ఇషాన్ కిషన్ 2 పరుగులు, అనికేత్ వర్మ 6 పరుగులు చేసి ఔట్ అయ్యారు. సన్‌రైజర్స్ తరఫున హెన్రిచ్ క్లాసెన్ 33 పరుగులతో అత్యధిక స్కోరు సాధించాడు. కమిందు మెండిస్ 27 పరుగులు చేశాడు.

## నవంబర్‌లో సౌతాఫ్రికా, భారత్ తొలి టెస్టు జరగడంపై అనుమానాలు..



**విశ్వంభర, స్పోర్ట్స్** : భారత్, సౌతాఫ్రికా మధ్య రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఢిల్లీలో తొలి టెస్టు జరగనుంది. నవంబర్ 14 నుంచి 18 వరకు మ్యాచ్ జరగనుంది. అయితే, ఈ టెస్టు జరగడంపై అనుమానాలు నెలకొన్నాయి. నవంబర్‌లో ఢిల్లీలో గాలి కాలుష్యం తీవ్ర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉండటమే అందుకు కారణం. గతేడాది నవంబర్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) 999గా నమోదైంది. 400 కంటే ఎక్కువ తీవ్రమైనదిగా పరిగణిస్తారు. అప్పుడు ఢిల్లీలో లాక్‌డౌన్ పరిస్థితులు కనిపించాయి. ఎమర్జెన్సీ అయితేనే ప్రజలు బయటకు రావాలని సూచించారు. పాఠశాలలు మూసివేశారు. బహిరంగ కార్యకలాపాలు నిలిపివేయబడ్డాయి. ఈ ఏడాది కూడా నవంబర్‌లో గాలి కాలుష్యం తీవ్రస్థాయికి చేరే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి. అదే జరిగితే భారత్, సౌతాఫ్రికా సందర్భంగా ఆటగాళ్లు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. గతంలో కూడా ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ మ్యాచ్‌లపై ప్రభావం చూపింది. 2016లో రెండు రంజీ మ్యాచ్‌లు రద్దయ్యాయి. ప్లేయర్లు తలనొప్పి, కళ్లలో మంటలతో ఇబ్బందిపడ్డారు. 2017 డిసెంబర్‌లో శ్రీలంక ప్లేయర్లు మైదానంలో మాస్క్‌లు ధరించారు. 2019 నవంబర్‌లో ఇద్దరు బంగ్లా ఆటగాళ్లు వాంతులు చేసుకున్నారు. ఇక, 2023లో వన్డే వరల్డ్ కప్‌లో భాగంగా శ్రీలంకతో మ్యాచ్‌కు ముందు గాలిలో నాణ్యత లోపించడంతో బంగ్లాదేశ్ ట్రైనింగ్ సెషన్‌ను రద్దుచేసుకుంది.

**ప్రతి ఏడాది కాలుష్యం ఉండదు : బీసీసీఐ..**

నవంబర్‌లో ఢిల్లీ టెస్టు మ్యాచ్ నిర్వహించాలనుకున్న తమ నిర్ణయాన్ని బీసీసీఐ సమర్థించుకుంది. నవంబర్‌లో ఆటకు గాలి కాలుష్యం అంతరాయం కలిగించొచ్చన్న వార్తలను బోర్డు సెక్రెటరీ దేవజిత్ సైకియా కొట్టిపారేశారు. ప్రతి ఏడాది కాలుష్యం ఉండదని వ్యాఖ్యానించారు. అందరితో చర్చించాకే, అన్ని విషయాలు పరిగణలోకి తీసుకున్న తర్వాతే రొటేషన్ పాలసీని అమలు చేస్తున్నామని చెప్పారు.

# ట్రేడ్ వార్ భయాలతో భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

**○ రూ.9.5 లక్షల కోట్లు ఆవిరి**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో భారీ నష్టాలు చవిచూశాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌ల కారణంగా వాణిజ్య యుద్ధ భయాలు నిన్నటి అమెరికా మార్కెట్లతో పాటు నేటి ఆసియా మార్కెట్లనూ కుదిపేశాయి. ముఖ్యంగా మెటల్, ఐటీ, ఫార్మా స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 23వేల దిగువకు చేరింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9.5 లక్షల కోట్లు క్షీణించి రూ.403 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఈ ఉదయం 76,160.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,295.36) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,240.55 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 930.67 పాయింట్ల నష్టంతో 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్ల నష్టంతో 22,904 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, అదానీ పోర్ట్స్ ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ భారీగా క్షీణించి 67.15 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3118 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### కారణాలు ఇవే..

**వాణిజ్య యుద్ధ భయాలు:** వివిధ దేశాల నుంచి అమెరికా చేసుకునే దిగుమతులపై సుంకాలు విధించడం ద్వారా వాణిజ్య యుద్ధానికి తెరతీశారు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటికే కెనడా టారిఫ్‌లను ప్రకటించగా.. చైనా, యూరోపియన్ యూనియన్ దేశాలు ప్రతీకార సుంకాలకు సిద్ధమవుతున్నాయి. వాణిజ్య యుద్ధాలు ప్రపంచ ఆర్థికంపై ప్రభావం చూపుతాయని, దాని ప్రభావం భారత్‌పైనా ఉంటుందన్న ఆందోళనలు మన మార్కెట్‌లను పడేశాయి.



**మాంద్యం భయాలు:** ప్రతీకార సుంకాల మూలంగా అగ్రరాజ్యం మాంద్యంలోకి వెళుతుందన్న భయాలు నెలకొన్నాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో అమెరికా మార్కెట్లు భారీ కుదుపునకు లోనయ్యాయి. 2020 తర్వాత భారీ పతనాన్ని చవిచూశాయి. ప్రధాన సూచీలు భారీగా క్షీణించడంతో పాటు దాదాపు 2.3 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ సంపద ఆవిరైంది. దీని ప్రభావం మన ఐటీ స్టాక్స్‌పై పడింది.

**ఫార్మా స్టాక్స్:** భారత్‌పై సుంకాల ప్రకటన వేళ ఫార్మాను మినహాయించడంతో నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో ఫార్మా స్టాక్స్ రాణించాయి. ట్రంప్ అంతలోనే మాట మార్చారు. ఫార్మా రంగంపై మునుపెన్నడూ చూడని విధంగా టారిఫ్‌లు ఉండబోతున్నాయంటూ విలేకరులతో పేర్కొన్నారు. దీంతో అరబిందో ఫార్మా, లారస్ ల్యాబ్స్, లుపిన్ వంటి స్టాక్స్ క్షీణించాయి.

**అన్ని రంగాల షేర్లలో:** ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్ (6 శాతం), నిఫ్టీ ఫార్మా (4 శాతం)తో పాటు ఐటీ, ఆటో, రియాలిటీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్‌టీ, ఇన్ఫోసిస్, టాటా స్టీల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి.

## మన స్టార్టప్‌లు చిప్స్, ఐస్‌క్రీమ్‌ల దగ్గరే ఆగిపోకూడదు : పీయూష్ గోయల్



**ముంబయి:** భారత్ స్టార్టప్‌లను ఉద్దేశించి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్‌గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని పలు అంకుర సంస్థలు ఫుడ్ డెలివరీ, బెట్టింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి యాప్‌లపై ఎక్కువగా దృష్టి సారించాయన్నారు. కానీ చైనాలోని స్టార్టప్‌లు మాత్రం ఇందుకు భిన్నమైన రంగాలను ఎంచుకుంటున్నాయని చెప్పారు. ''దేశంలో ప్రస్తుతం ఉన్న స్టార్టప్‌ల పరిస్థితి చూస్తే.. మనం ఫుడ్ డెలివరీ యాప్స్‌పై దృష్టిసారించాం. ఇలాంటి వాటి వల్ల దిగువ శ్రేణి కార్మికులు తయారై సంపన్నులు కాలు బయటపెట్టకుండా ఆహారం పొందగలుతున్నారు. ఇదే సమయంలో చైనా సంస్థలు ఏఐ, ఈవీలు, సెమీ కండక్టర్ల రంగాలను ఎంచుకుంటున్నాయి. భారత్‌లో డీప్‌టెక్ స్టార్టప్‌లు పరిమిత సంఖ్యలోనే వస్తున్నాయి. ఆ రంగంలో కేవలం 1,000 స్టార్టప్‌లు మాత్రమే ఉండటం ఆందోళనకర పరిస్థితి. ఇక్కడి యువతరం గొప్ప ఆలోచనలు రూ.25 లక్షలు, రూ.50 లక్షలకు విదేశీ కంపెనీలకు అమ్ముడుపోతున్నాయి. కొత్త అంకుర సంస్థలు భవిష్యత్ తరాల కోసం దేశాన్ని సిద్ధం చేయాలి. మనం ఐస్‌క్రీం, చిప్స్ అమ్మడం దగ్గరే ఆగిపోకూడదు. డెలివరీ బాయ్స్/గర్ల్స్‌గానే మిగిలిపోదామా? అదే భారత్ లక్ష్యమా..? అది అంకురాల ఉద్దేశం కాదు'' అని స్టార్టప్ మహాకుంబ్ కార్యక్రమంలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

**విమర్శించడం తేలిక: జెప్టో సీఈఓ..**

పీయూష్‌గోయల్ వ్యాఖ్యలపై క్విక్ కామర్స్ సంస్థ జెప్టో సీఈఓ అదిత్ పలిచా స్పందించారు. విమర్శించడం తేలిక అంటూ మంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టారు. ''యూఎస్, చైనాలోని డీప్ టెక్ నైపుణ్యంతో పోల్చి, భారత్‌లోని కన్స్యూమర్ ఇంటర్నెట్ స్టార్టప్‌లను విమర్శించడం చాలా తేలిక. ప్రస్తుతం జెప్టోలో 1.5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. 3.5 సంవత్సరాల క్రితం అసలు ఆ సంస్థే లేదు. మేం పన్నులు చెల్లిస్తున్నాం. దేశంలోకి విదేశీ పెట్టుబడులు వచ్చాయి. సరఫరా గొలుసులను నిర్వహించేందుకు వందల కోట్ల పెట్టుబడులు పెట్టారు. భారత ఆవిష్కరణల్లో ఇదొక అద్భుతం కాకపోతే.. మరి దీన్ని ఏమంటారో నాకు తెలియదు.భారత్‌కు భారీస్థాయిలో ఏఐ మోడల్ ఎందుకు లేదు..? ఎందుకంటే, అమెజాన్, ఫేస్‌బుక్, అలీబాబా, గూగుల్ వంటి పెద్ద ఇంటర్నెట్ సంస్థలు ఇక్కడ లేవు. అవి కూడా కన్స్యూమర్ ఇంటర్నెట్ కంపెనీలుగా ప్రస్థానం మొదలుపెట్టినవే. అవే ఏఐ వంటి ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్తున్నాయి. వాటి వద్ద విస్తృత డేటా, టాలెంట్, పెట్టుబడులు ఉన్నాయి. అందుకే అది సాధ్యమైంది. స్టార్టప్ ఎకోసిస్టమ్, ప్రభుత్వం, మూలధనాన్ని కలిగి ఉన్న యాజమాన్యాలు.. ఈ స్థానిక ఛాంపియన్లకు మద్దతు ఇవ్వాలి. అంతేగానీ ఎదగడానికి ప్రయత్నిస్తున్నవారిని అణచి వేయకూడదు'' అని పలిచా అన్నారు. భారత స్టార్టప్‌లను తక్కువ చేయొద్దని, డీప్‌టెక్ సంస్థల వృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి సహాయం అందిస్తోందని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ ప్రశ్నించారు.

## ట్రంప్ ఎఫెక్ట్.. ఐఫోన్ ధరలకు రెక్కలు..!

**విశ్వంభర, బిజినెస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలు పెట్టిన వాణిజ్య యుద్ధం దెబ్బకు యాపిల్ సంస్థ విలవిల్లాడనుంది. ఐఫోన్ ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోడల్‌ను బట్టి వీటి ధరలు 3040శాతం వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఐఫోన్లు చైనాలో తయారవుతాయి. దీంతో ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు వీటిపై పడతాయి. ఈనేపథ్యంలో సంస్థ వీటిని భరించడమా.. లేక వినియోగదారులపై మోపడమా అనేది యాపిల్ నిర్ణయించాల్సి ఉంది. చాలామందికి అందుబాటులో ఉండే ఐఫోన్ 16 మోడల్ ధర 799 డాలర్లు (రూ.68 వేలు). యాపిల్ కనుక పన్నుల భారం వినియోగదారుల పైకి బదలాయిస్తే.. ఇది 1,142 డాలర్లకు (రూ.97వేలు)కు చేరవచ్చని అంచనా. ఇక ప్రీమియం మోడల్ ఐఫోన్ 16 ప్రోమ్యాక్స్ (1టెరాబైట్ మోడల్) 2,300 డాలర్లకు (రూ.2 లక్షలకు) చేరవచ్చు. గతంలో యాపిల్ అదనపు పన్నులు తప్పించుకొనేందుకు ప్రత్యేక మినహాయింపులు పొందింది. కానీ, ఈసారి అవేవీ లభించేలా లేవు. అమెరికా వ్యాపార సంస్థలు చైనా నుంచి తమ ఫ్యాక్టరీలను తరలించేలా ఒత్తిడి పెంచేందుకు ట్రంప్ అదనపు పన్నులు విధించారు. ఇప్పటికే ఐఫోన్ల విక్రయాలు ప్రధాన మార్కెట్లలో అనుకున్న స్థాయిలో లేవు. దీనికితోడు తాజా పన్నుల కారణంగా ధరలు పెరిగితే.. వాటిపై మరింత ప్రతికూల ప్రభావం పడొచ్చు. దీంతో కస్టమర్లు ఇతర



ఆప్షన్లపై దృష్టిపెట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా యాపిల్ ప్రధాన పోటీదారు శామ్‌సంగ్ లబ్ధిపొందే అవకాశం ఉంది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిన్న సుంకాల ఢంకా మోగించిన సంగతి తెలిసిందే. అమెరికాకు దిగుమతయ్యే ప్రతి వస్తువు పైనా కనిష్ఠంగా 10శాతం నుంచి గరిష్ఠంగా 49శాతం వరకు సుంకాలు విధించారు. మన దేశంపై 26 శాతంతో విరుచుకుపడ్డారు. చైనాపై 34% బాదేశారు. ఐరోపా దేశాలపై 20% విధించారు.

## ట్రంప్ టారిఫ్ దెబ్బకు రూ. 18 లక్షల కోట్లు నష్టపోయిన బిలియనీర్లు

**విశ్వంభర, బిజినెస్ బ్యూరో:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం వంద దేశాలపైనే కాకుండా వేల కోట్ల ఆదాయం ఉన్న సంపన్నులపైనా పడింది. రెసిప్రోకల్ టారిఫ్ కారణంగా అంతర్జాతీయ అనేక దేశాల మార్కెట్లతో పాటు అమెరికా మార్కెట్లలోనూ కుదుపులు ఏర్పడ్డాయి. దానివల్ల ప్రపంచ సంపన్నులు కూడా తమ సంపదలో భారీ నష్టాలను చూడక తప్పలేదు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచంలోని 500 మంది అత్యంత సంపన్నులకు టారిఫ్ ప్రభావం వల్ల 208 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 17.80 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. ఇది గడిచిన 13 ఏళ్ల కాలంలోనే అత్యధిక నష్టమని బ్లూమ్‌బర్గ్ అభిప్రాయపడింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన టెస్లా అధినేత ఎలన్ మస్క్ సైతం ఈ నష్టాన్ని ఎదుర్కొనక తప్పలేదు. ఇక, బిలియనీర్లు కోల్పోయిన సంపదలో అత్యధికంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ మెటా వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ 17.9 బిలియన్ డాలర్ల(రూ. 1.53 లక్షల కోట్లను కోల్పోయారు. ఈ మొత్తం మార్క్ సంపదలో 9 శాతానికి సమానం కావడం గమనార్హం. మెటా షేర్లు టారిఫ్ ప్రభావంతో 8 శాతానికి పైగా పడిపోయాయి. మార్క్ తర్వాత అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ తన సంపదలో 15.9 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.3లక్షల కోట్ల)ను కోల్పోయారు. అమెజాన్ షేర్లు 9 శాతం దెబ్బతిన్నాయి. ఇక, ఎలన్ మస్క్ సంపద కూడా 11 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.94.1 వేల కోట్లు) నష్టం ఎదుర్కొన్నారు. మిగిలిన అమెరికా బిలియనీర్లలో మైఖేల్ డెల్(9.53 బిలియన్ డాలర్లు), లారీ ఎలిసన్(8.1 బిలియన్ డాలర్లు), జెన్సన్ హువాంగ్(7.36 బిలియన్ డాలర్లు), లారీ పేజ్(4.79 బిలియన్ డాలర్లు), సెర్గీ బ్రిన్(4.46 బిలియన్ డాలర్లు) నష్టపోయారు.



## స్విమ్మింగ్ రాకపోయినా..
# 'వన్' మూవీ కోసం మహేశ్‌బాబు సాహసం



అటు యువతతో పాటు, ఇటు మాస్‌లోనూ మంచి ఫాలోయింగ్ ఉన్న స్టార్ హీరో మహేశ్‌బాబు . సుకుమార్ దర్శకత్వంలో ఆయన కథానాయకుడిగా నటించిన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ '1: నేనొక్కడినే'. బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన ఈ సినిమా టెక్నికల్‌గా హై స్టాండడ్‌లో తెరకెక్కించారు. సుకుమార్ టేకింగ్ విమర్శకులను సైతం మెప్పించింది. అయితే, ఈ సినిమా కోసం మహేశ్‌బాబు రియల్ స్టంట్ చేశారు. ఇదే విషయాన్ని గతంలో ఒకసారి సుకుమార్ కూడా పంచుకున్నారు. మహేశ్‌బాబు విలన్ గ్యాంగ్ నుంచి తప్పించుకునేందుకు బోటు తీసుకుని సముద్రంలోకి వెళ్తారు. అందులో నటించిన ఆర్టిస్టులందరూ ప్రొఫెషనల్ స్విమ్మర్స్ కాగా, మహేశ్‌బాబుకు ఈత సరిగా రాదట. మిగిలిన వాళ్లందరూ లైఫ్ జాకెట్లు వేసుకొని నటిస్తే, మహేశ్ అవేవీ లేకుండా రిస్క్ చేసి మరీ ఆ సీన్‌లో నటించారు. అంతేకాదు, ఒక ప్రొఫెషనల్ డ్రైవర్ బోటును ఎలా నడుపుతారో అంతే వేగంతో నడిపారట. ఆ సీన్ తీస్తున్నప్పుడు చిత్ర బృందం చాలా కష్టపడిందని సుకుమార్ అప్పట్లో చెప్పారు.అంతేకాదు, హిట్ అవ్వాల్సిన సినిమా ఫ్లాప్ అయిందన్న బాధ ఎప్పుడూ తనని వెంటాడుతూ ఉంటుందని సుకుమార్ అంటుంటారు. ''హిట్ అయ్యే సినిమాను ఫ్లాప్ చేశానే అనిపిస్తుంది. ఒక సీన్‌తో వెర్షన్ మార్చేయొచ్చు. హీరో ఒక మానసిక సమస్యతో బాధపడుతూ ఉంటాడు. అది నిజం కాదని, అతను డ్రామా ప్లే చేస్తున్నాడని ఒక వెర్షన్ అనుకున్నా. కానీ, నేను ఎమోషనల్ సైడ్ వెళ్లిపోయా. మొదటి వెర్షన్ చెప్పినప్పుడు ప్రొడ్యూసర్ రామ్ ఆచంటకి బాగా నచ్చింది. ఆయన మెచ్చుకున్నారు కూడా. కానీ, సినిమా తీసే సమయానికి అది కాస్తా మారిపోయి, ఇప్పుడు మీరు చూస్తున్న వెర్షన్ వచ్చింది. ఇంకో రెండు సీన్లు తీసి, ఎడిటింగ్ టేబుల్‌పై చూసుకోవాల్సింది. నిడివి పెరిగిపోవడంతో చాలా సీన్లు తీసేశా. అందుకే ప్రేక్షకులకు అర్థం కాలేదేమో'' అని అన్నారు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు ఓ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్‌లో నటిస్తున్నారు. ఇటీవల ఒడిశా షెడ్యూల్ పూర్తయింది. ఇక సుకుమార్ 'పుష్ప2' సక్సెస్ తర్వాత తన తదుపరి సినిమాల కోసం స్క్రిప్ట్‌ను సిద్ధం చేసుకుంటున్నారు.

# నాడు తల్లి సెంటిమెంటుతో యమలీల..
# నేడు తండ్రి సెంటిమెంటుతో ఎల్.వై.ఎఫ్!

మనిషా ఆర్ట్స్ బ్యానర్ పై అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మాణంలో పవన్ కేతరాజు దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఎల్ వై ఎఫ్. తండ్రి కొడుకుల మధ్య సెంటిమెంట్ తో ఏప్రిల్ 4న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఏప్రిల్ 3న మీడియా వారికి ప్రీమియర్ షో వేయడం జరిగింది. ఈ సినిమాలో శ్రీ హర్ష, కషిక కపూర్ జంటగా నటించారు.ఎస్పీ చరణ్ తండ్రి పాత్రలో ప్రవీణ్, రఘు బాబు, చత్రపతి శేఖర్, భద్రం, షకలక శంకర్, శాంతి కుమార్, బంటి తదితరులు కీలకపాత్ర పోషించారు.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రామస్వామి రెడ్డి మాట్లాడుతూ... "నేను చిన్నప్పటి నుండి మెగాస్టార్ చిరంజీవి వీరాభిమానిని. చిన్నపటి నుంచి ఆయన్ని స్ఫూర్తిగా తీసుకున్నాను. నా కొడుకు డ్యాన్స్ చేస్తుంటే చిరంజీవిలా చేస్తున్నాడని మురిసిపోయేవాడిని. మా అబ్బాయి సినిమాల్లోకి వెళ్తాను అన్నప్పుడు ఎంతో సంతోషించాను. చిరంజీవిని చూస్తూ పెరిగిన నా కొడుకు కూడా అంత గొప్ప నటుడు అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ చిత్రం కోసం ఫిలిం ఇన్స్టిట్యూట్ లో చేరి ఎంతో కష్టపడి ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. ఈ చిత్రం చూసిన మీడియా వారంతా ఎంతో పాజిటివ్ గా రెస్పాండ్ అయ్యారు. చిత్రం మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను" అన్నారు.

మరో నిర్మాత కిషోర్ రాఠి మాట్లాడుతూ... "అమ్మ సెంటిమెంట్తో మా బ్యానర్ లో వచ్చిన యమలీల చిత్రం ఎంతో గొప్ప విజయాన్ని సాధించింది. ఇప్పుడు నాన్న సెంటిమెంట్తో వచ్చిన ఈ లవ్ యువర్ ఫాదర్ చిత్రం కూడా అంతే స్థాయిలో మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను. ఈ చిత్రం చూసిన వారంతా చాలా బాగుందని తమ ఉద్దేశం తెలియజేశారు" అని అన్నారు.

హీరో శ్రీ హర్ష మాట్లాడుతూ... "ఈ చిత్రం చూసి నన్ను ఆశీర్వదించేందుకు వచ్చిన వారందరికీ నా నమస్కారం. చిత్రం కోసం మేము ఎంతో కష్టపడ్డాము. మీడియా వారి అందరికీ నచ్చిందని తెలిసింది. వారి సైడ్ నుండి పాజిటివ్గా రెస్పాన్స్ రావడం అనేది, నాకు నేను పడిన కష్టమంతా మరిచిపోయి ఎంతో సంతోషపడే విధంగా అనిపించింది. నన్ను సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి నా థాంక్స్. ముఖ్యంగా ఈ చిత్రంలో నాకు తండ్రిగా నటించిన ఎస్పీ చరణ్ గారికి అలాగే మా నాన్నగారికి ఎంతో రుణపడి ఉంటాను" అన్నారు.



# దర్శకుడికి రామ్ చరణ్ దంపతుల గిఫ్ట్..



దర్శకుడు బుచ్చిబాబుకు రామ్‌చరణ్ దంపతులు ప్రత్యేక బహుమతి పంపారు. ఈవిషయాన్ని తెలుపుతూ ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ బహుమతి తనకెంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. ఇటీవల రామ్‌చరణ్ 40వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఆయన పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబుకు చరణ్ దంపతులు హనుమాన్ చాలీసా పుస్తకాన్ని, హనుమంతుడి ప్రతిమను గిఫ్ట్‌గా పంపారు. 'నా మనసులో నీకెప్పుడూ ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ఆ హనుమంతుడి ఆశీస్సులు నీపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను' అని రాసి ఉన్న నోట్, శ్రీరాముని పాదుకలను కూడా పంపారు. ఆ ఫొటోలను పంచుకున్న బుచ్చిబాబు ఈ బహుమతి మీ ప్రేమను తెలియజేస్తుందంటూ రామ్ చరణ్, ఉపాసనను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌పెట్టారు.ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా 'పెద్ది'(Peddi) సినిమా తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. ఇటీవలే ఈ సినిమా హీరో ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా అది ఆదరణను సొంతం చేసుకుంది. క్రీడా నేపథ్యంలో, మూలాల్ని ఆవిష్కరించే ఓ గ్రామీణ కథగా ఈ చిత్రం రూపొందుతున్నట్టు సమాచారం. గుర్తింపు కోసమే పెద్ది పోరాటం చేస్తాడని రామ్‌చరణ్ సామాజిక మాధ్యమాల ద్వారా పేర్కొన్నారు. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎ.ఆర్.రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.

# ధనుష్ 'ఇడ్లీ కడై' వాయిదా..



కోలీవుడ్ హీరో ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఇడ్లీ కడై' (ఇడ్లీ కొట్టు). నిత్యామేనన్ కథానాయిక. ఏప్రిల్ 10న విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. కొత్త రిలీజ్ తేదీని ప్రకటిస్తూ ధనుష్ పోస్టర్ పంచుకున్నారు. ఈ చిత్రం దేశవ్యాప్తంగా అక్టోబర్ 1న రిలీజ్ కానున్నట్లు తెలిపారు.ప్రస్తుతం దీని చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అరుణ్ విజయ్, ప్రకాశ్ రాజ్, షాలినీ పాండే కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా వాయిదా పడనుందంటూ వార్తలు రాగా నిర్మాత వాటిని ఖండించారు. అనుకున్న సమయానికే దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని తెలిపారు. కానీ, షూటింగ్ ఆలస్యం కావడంతో దీన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది.గతంలో 'తిరు' సినిమాలో ధనుష్‌నిత్యా మేనన్‌లు అలరించారు. ఆ సినిమా తర్వాత వీరిద్దరి కాంబోలో రానుండడం, పోస్టర్‌లు ఆకట్టుకోవడంతో 'ఇడ్లీ కడై'పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పుడీ చిత్రం సమ్మర్ రేస్ నుంచి వైదొలగడంతో అభిమానులు నిరాశపడుతున్నారు.

## మాధవన్ సినిమాలో
# శివానీ రాజశేఖర్

మాధవన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమాకు 'జి.డి.ఎన్' అనే టైటిల్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. భారత ప్రముఖ ఇంజనీరు జి.డి. నాయుడు జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో రాజశేఖర్, జీవితల కుమార్తె కూడా నటిస్తున్నారు. 'ఎడిసన్ ఆఫ్ ఇండియా, మిరాకిల్ మేన్, వెల్త్ క్రియేటర్ ఆఫ్ కోయంబత్తూరు' వంటి పేర్లను గడించిన గోపాల స్వామి దొరైస్వామి నాయుడు షార్ట్‌గా జి. డి. నాయుడు అని కూడా అంటారు. ఇప్పుడు ఆయన జీవితం ఆధారంగా 'జి.డి.ఎన్' మూవీ తెరకెక్కుతోంది. ఈ బయోపిక్‌కు కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ లోగోను మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేశారు. ప్రియమణి, జయరాం, యోగిబాబు ఇతర ప్రధాన పాత్రల్లో నటించనున్నట్లుగా మేకర్స్ వెల్లడించారు. జీడీ నాయుడు బయోపిక్‌లో టాలీవుడ్ హీరోయిన్ శివానీ రాజశేఖర్ కూడా నటించనుంది. ఇందులో మాధవన్‌తో పాటుగా బిగ్ స్క్రీన్‌పై ఆమె కనిపించనున్నారు. త్వరలో ఈ మూవీ సెట్స్ మీదకు వెళ్తుండటంతో ఏర్పాట్లు స్పీడ్‌గా చేస్తున్నారు. కోయంబత్తూరుకు చెందిన జి.డి నాయుడు కేవలం మూడో తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. కానీ, ఆటోమొబైల్, అగ్రికల్చర్, టెక్స్‌టైల్, ఫొటోగ్రఫీ వంటి సెక్టార్స్‌లో కొన్ని పరికరాల ఆవిష్కరణలు చేశారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ ఫీల్డ్‌లో విప్లవం సృష్టించారని చెప్పవచ్చు. భారతదేశంలో మొట్టమొదటి ఎలక్ట్రిక్ మోటార్‌ను రూపొందించింది ఆయనే కావడం విశేషం. అందుకే ఆయన్ను ఎడిసన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. 1893లో జన్మించిన ఆయన 1974లో మరణించారు.

ఎవడైతే నాకేంటి, సత్యమేవ జయతే, కల్కి సినిమాలను నిర్మించిన శివానీ తర్వాత 2 స్టేట్స్ తో హీరోయిన్ గా మారింది. ఆల్రెడీ తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాల్లో నటించి మెప్పించిన శివానీ ఇప్పుడు జీడీ నాయుడు బయోపిక్ లో అవకాశం అందుకుంది. కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో ప్రియమణి, జయరాం, యోగిబాబు కీలకపాత్రల్లో కనిపించనున్నారు.

# 'అవతార్ 3'.. కొత్త విలన్స్..
## ఈసారి వాళ్లతోనూ జేక్ పోరాటం!

యావత్ సినీ ప్రపంచాన్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రం 'అవతార్' . ఈ ఫ్రాంచైజీలో ఇప్పటికే రెండు చిత్రాలు విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నాయి. వీటికి కొనసాగింపుగా ఇప్పుడు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సిద్ధమవుతోంది. తొలి రెండు చిత్రాలతో పోలిస్తే పార్ట్ 3 ఎంతో ఆసక్తిగా ఉంటుందని చిత్ర దర్శకుడు జేమ్స్ కామెరూన్ వెల్లడించారు.సినిమాకాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన 'అవతార్3' విశేషాలను పంచుకున్నారు. ఇప్పటివరకూ చూసిన చిత్రాలతో పోలిస్తే ఇది ఎంతో ప్రత్యేకంగా ఉంటుందన్నారు. తొలి రెండు భాగాల్లో జేక్ కుటుంబం.. మానవ ప్రపంచంతో పోరాటం చేసిందని.. కానీ, పార్ట్3లో అలా కాదని తెలిపారు. ఇందులో కొత్త విలన్స్ పుట్టుకొస్తారని చెప్పారు. యాష్ ప్రపంచంలోని తెగలతోనూ జేక్ కుటుంబం పోరాటం చేస్తుందని వివరించారు. మొదటి పార్ట్‌లో భూమి, రెండో భాగంలో సముద్రం, ఇక ఇప్పుడు చంద్రుడిపై జరిగే యుద్ధాన్ని చూడనున్నామని వెల్లడించారు. ఈ మూవీని ప్రేక్షకులు తప్పక ఆస్వాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. డిసెంబరులో విడుదల కానుందని టీమ్ ఇప్పటికే తెలిపింది.ప్రపంచ సినీ చరిత్రలో 'అవతార్' ఓ సంచలనం. హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టించిన విజువల్ వండర్. పండోరా అనే కల్పిత గ్రహాన్ని సృష్టించి అందులోని ప్రకృతి అందాలను కళ్లు చెదిరే విజువల్ ఎఫెక్ట్స్‌తో తీర్చిదిద్ది అందరినీ కట్టిపడేశారు. ఆ తర్వాత 'అవతార్: ది వే ఆఫ్ వాటర్'తో మంచి ట్రీట్ ఇచ్చారు. ఆ ఫ్రాంచైజీలో రానున్న మూడో భాగాన్ని పంచ భూతాల్లో ఒకటైన అగ్నికి సంబంధించిన కాన్సెప్ట్‌తో 'అవతార్: ఫైర్ అండ్ యాష్' రూపొందిస్తున్నారు. 2025 డిసెంబరు 19న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. అవతార్ ఫ్రాంచైజీలో రానున్న 'అవతార్ 4' 2029లో, చివరిగా రానున్న 'అవతార్ 5' డిసెంబరు 2031లో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.




## శాఖాహారులా.. విటమిన్ బి12 లోపంతో ఇబ్బంది పడుతున్నారా..
# ఈ డ్రై ఫ్రూట్స్ వాటర్‌ని డైట్‌లో చేర్చుకోండి..

శరీరంలోని నరాల కణాలు, రక్త కణాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే ఒక ముఖ్యమైన పోషకం విటమిన్ B12. ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన పోషకమైన విటమిన్ బి12 స్థాయి శరీరంలో తగ్గినప్పుడు.. అది ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాన్ని చూపుతుంది. కనుక శరీరంలో ఈ లోపాన్ని ఎలా అధిగమించాలో నిపుణులు కొన్ని సలహాలు చెప్పారు. ప్రతి సమస్యకు మేడిసిన్స్ కంటే ముందుగా సరైన ఆహారం తీసుకోవడం అని చెబుతున్నారు. కనుక విటమిన్ బి12 లోపిస్తే కొన్ని రకాల డ్రై ఫ్రూట్స్ వాటర్ తాగడం మేలు చేస్తుందని అంటున్నారు.






విటమిన్ బి12 శరీరానికి చాలా ముఖ్యమైన పోషకం. ఇది ప్రత్యేకంగా నాడీ వ్యవస్థ, రక్త కణాలు , DNA లను సృష్టించడానికి పనిచేస్తుంది. విటమిన్ బి12 లోపం వల్ల శరీరంలో అనేక రకాల సమస్యలు వస్తాయి. వీటిలో బలహీనత, అలసట, మానసిక సమస్యలు, కండరాల నొప్పి వంటి సమస్యలు ఉన్నాయి. శరీరంలో విటమిన్ బి12 లోపాన్ని నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని చేర్చుకోవాలని పోషకాహార నిపుణురాలు న్మామి అగర్వాల్ అంటున్నారు. విటమిన్ బి12 లభించే వాటిలో ఎక్కువ భాగం మాంసాహారంలోనే ఉంటాయి. కనుక శాహారులకు ఈ విటమిన్ దొరకడం కొంచెం కష్టం.. కనుక శాఖాహారులు తాము తినే ఆహారంలో డ్రై ఫ్రూట్స్‌ను చేర్చుకోవాలని సూచిస్తున్నారు. ప్రతిరోజూ డ్రై ఫ్రూట్స్ వాటర్ తాగడం వల్ల శరీరంలో ఈ విటమిన్ లోపం ఉండదని నిపుణులు అంటున్నారు.మీరు ఏ డ్రై ఫ్రూట్స్ నీరు త్రాగాలంటే

బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష, వాల్‌నట్, అంజీర్‌లను రాత్రంతా నానబెట్టాలని నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ డ్రై ఫ్రూట్స్ నీరు త్రాగడం వల్ల శరీరంలో విటమిన్ బి12 లోపాన్ని నివారించవచ్చు. కనుక ఈ మిక్సిడ్ డ్రై ఫ్రూట్స్ వాటర్ ను డైట్ లో ఎలా చేర్చుకోవాలో తెలుసుకుందాం.ముందుగా బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష, వాల్‌నట్, అంజీర్‌లను కడిగి ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి.ఉదయం నానబెట్టిన ఈ పండ్లను నీటిలో నుంచి బయటకు తీయండి.

ఇప్పుడు బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష, వాల్‌నట్, అంజీర్‌లు నానబెట్టిన నీటిని ఫిల్టర్ చేయండి.ఈ నీటిని గోరువెచ్చగా త్రాగండి. మీకు కావాలంటే రుచిని పెంచడానికి ఈ నీటిలో ఒక స్పూన్ తేనె జోడించవచ్చు.ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. బలహీనత తొలగిపోతుంది.

డ్రై ఫ్రూట్స్ వాటర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు

డ్రై ఫ్రూట్స్‌లో ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. డ్రై ఫ్రూట్స్‌లో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వీటిల్లో సహజ చక్కెర ఉండటం వల్ల, అవి శరీరంలో తక్షణ శక్తిని పెంచడానికి పనిచేస్తాయి. చర్మ సంబంధిత సమస్యలను తొలగించడంలో డ్రై ఫ్రూట్స్ తినడం కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

రిపోర్టర్లు కావలెను
V3 NEWS
"విశ్వంభర"
తెలుగు దిన పత్రిక
VISHVAMBHARA TV
ప్రముఖ టీవీ ఛానల్స్, తెలుగు దినపత్రికల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా
రిపోర్టర్లు, కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, కెమెరామెన్స్,
PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్,
మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com